అసౌకర్యాల నడుమ అంగన్వాడీలు

- పత్తికొండ ప్రాజెక్టు పరిధిలో సగానికి పైగా అద్దె భవనాల్లోనే - మొత్తం 329 , 179 అద్దె భవనాల్లో

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ నియోజకవర్గ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు అసౌకర్యాల నడుమ నడుస్తున్నాయి. మొత్తం 329 అంగన్‌వాడీ కేంద్రాలలో 179 అద్దెభవనాలలో అవస్థలు, అసౌకర్యాలతో నడుస్తున్నాయి. నాడునేడుతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు అని చెబుతున్నారు. ప్రస్తుత పాలకులు.. బాలలకు ప్రాథమిక విద్యాబుద్ధులు నేర్పే అంగన్‌వాడీలలో అడుగులు ముందుకు పడలేదని పత్తికొండ నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు. పత్తికొండ ప్రాజెక్టు పరిధిలో దేవనకొండ, తుగ్గలి, మద్దికెర, పత్తికొండ, గోనెగుండ్ల మండలాలలో మొత్తం 329 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో ఏళ్లుగా 179 అద్దె భవనాలలో నడుస్తున్నాయి. ఇక్కడే తుగ్గలి మండలంలో 77 కేంద్రాలలో 17 సొంత భవనాలున్నప్పటికి మరుగుదొడ్లు, వంట గది లేక అక్కడి నిర్వాహకులు అవస్థలుపడుతున్నారు. మద్దికెర లో 39 కేంద్రాలు మరుగుదొడ్లు ఉన్నప్పటికీ నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా మారాయి. దేవనకొండ మండలంలో 74 కేంద్రాలలో 32 సొంత భవనాలు, మరో 28 అద్దెభవనాలలో ఉన్నాయి. చుట్టూ పరిసరాలు అనుకూలంగా లేవు. కంపచెట్లు ఏపుగా పెరిగడంతో అక్కడికి వెళ్లి రావాలంటే బాలలు పడుతూ లేస్తూ నానా ఇబ్బందులకు గురవుతున్నారు. గోనెగుండ్ల మండలంలో 68 భవనాలకు 49 అద్దెభవనాలు అధికంగా ఉన్నా సొంత భవనాల ఊసే ఎత్తడం లేదు. పత్తికొండలో 71 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి 23 సొంత భవనాలు, 36 అధికంగా ఉన్నప్పటికీ మరుగుదొడ్లు ఉంటే తాగు నీరు ఉండదు. తాగు నీరుంటే విద్యుత్ లేక ఉపయోగంగా ఉండవు. చేసేదేమి లేక అంగన్వాడీ నిర్వాహకులు సర్దుకొనిపోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం మాత్రం పాఠశాలల వలె నాడు -నేడు అంటూ అంగన్వాడీలకు భారీగా నిధులు కేటాయిస్తూ పేర్లు మార్చుకుంటుంది తప్ప మార్పు చూడటం లేదని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన సూపర్‌వైజర్లు మాత్రం కనీసం ఉన్నత యంత్రాంగానికి నివేదికలు కూడా పంపినట్లు లేదని తెలుస్తోంది. నెలకు వేతనాలు వస్తే చాలన్న ధోరణిని ప్రదర్శిస్తున్నారని వినిపిస్తోంది. పలు మండలాల్లో మాత్రం కనీసం కేంద్రాల పర్యవేక్షణ లేదని, అధికారులు నిద్రవస్థలో ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. తల్లిదండ్రులు మాత్రం పిల్లలకు బాల్యదశలో అందాల్సిన విద్యాబుద్ధులు అందుతున్నాయా లేదా అంటూ నిలదీస్తున్నారని కొన్ని కేంద్రాలలో కనీసం బోర్డులు

అద్దె భవనంతో సొంత ఖర్చులు పెడుతున్నాం

- కాంతమ్మ, టీచర్ తుగ్గలి మండలం సెంటర్ 4

ఏళ్లుగా అద్దె భవనంలో మా కేంద్రాన్ని నడుపుతున్నాం.నెలకు ప్రభుత్వం రూ 1800 ఇస్తే అదనంగా రూ 700 సొంత ఖర్చులు పెడుతున్నాం. సొంత భవనం కోసం ఎన్ని సార్లు విన్నవించినా యంత్రాంగంలో కనీస స్పందన కానరావడం లేదు.కేంద్రాలకు వెళ్లాలన్నా రావాలన్నా పాట్లు తప్పవు. మా మండలంలో ఓ 15 కేంద్రాలు కలవు. అందులో ఓ ఐదు ఆరు కేంద్రాలకు దారులు సక్రమంగా లేవు. చుట్టూ పరిసరాలు అస్తవ్యస్థంగా ఉండటంతో అక్కడ విషపురుగులు తిరుగుతున్నాయి. వెళ్లాలన్నా తిరిగి రావాలన్నా భయంతో పాట్లు పడుతున్నాం.

మరుగుదొడ్లు లేక ఆరుబయటే కాలకృత్యాలు

- సుంకులమ్మ ,అంగన్వాడీ టీచర్ కోతిరాల

పత్తికొండ మండలం కోతిరాల గ్రామంలో ఉన్న కేంద్రాలన్నిటికీ మరుగుదొడ్లు లేవు. అధికారులేమో, నాయకులేమో త్వరలో కట్టిస్తామంటూ చెబుతున్నారు తప్ప చేసిందేమి లేదు. ఫలితంగా బాలలు, మేము ఆరుబయటే కాలకృత్యాలు తీర్చుకోవలసిన పరిస్థితి నెలకొంది.

కేంద్రం పక్కనే ప్రమాదకరంగా డ్రైయినేజీ

- జ్యోతి అంగన్వాడీ టీచర్ సెంటర్ 1

దేవనకొండ మండల కేంద్రం ప్రక్కనే పెద్ద డ్రైయినేజి ప్రవహిస్తోంది. బాలలు ఆడుకొనేటప్పుడు అందులో పడే అవకాశం ఉంది. ప్రమాదకరంగా ఉందని ప్రహరీ నిర్మించాలని చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

పిఎంజెవై రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిజెవైఎం సంబంధించిన రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి ఆయన మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గ్రామ సచివాలయాలకు సంబంధించి సర్వీసులు పెంచేలా ఎంపిడిఒలు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. పిఎంజెవై కార్డులకు సంబంధించి వాలంటీర్ లాగిన్‌లో పెండింగ్ ఉన్నవి పూర్తి చేసేలా ఎంపిడిఒలు చర్యలు తీసుకోవాలన్నారు. టెస్టిమోనియల్స్‌లో నూతనంగా వచ్చిన రైతు భరోసాను వ్యవసాయ సహాయకులు పూర్తి చేయాలన్నారు. గ్రామాలలోని ఇళ్లలో, కమ్యూనిటీ కేంద్రాలలో వ్యక్తిగత మరుగదొడ్లు , హ్యాండ్ వాష్ కేంద్రాలు ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని ఆలస్యం చేయకుండా సంబంధిత ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఇఒఆర్‌డిలను ఆదేశించారు. స్కూల్ డ్రాప్ ఔట్స్ అయిన పిల్లల మీద ప్రత్యేక దృష్టి ఉంచడంతో పాటు నాన్ ఫంక్షనల్ టాయిలెట్స్‌గా వున్న వాటికి మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి వెంకట నారాయణ, ఎస్ఎస్ఎ పిఒ వేణుగోపాల్, డిపిఒ నాగరాజు నాయుడు, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరుబయటే విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు

అద్దె చెల్లించలేదని

సచివాలయం మూత

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం రాంపల్లి గ్రామంలో అద్దె భవనంలో ఉన్న సచివాలయం అద్దె చెల్లించలేదని ఆ యజమాని సచివాలయానికి సోమవారం తాళాలు వేశారు. దీంతో సచివాలయం ఉద్యోగులంతా బయటనే విధులు నిర్వహించారు. గత 15 నెలలుగా ప్రభుత్వం అద్దె చెల్లించలేదని దీంతో విసుగు చెందిన యజమాని ఏకంగా తాళాలు వేసి , ఉద్యోగులని లోనికి రాకుండా చేశారు. దీంతో తప్పని పరిస్థితుల్లో సచివాలయం ఉద్యోగులంతా బయటనే తమ విధులు నిర్వహించారు. సచివాలయం అద్దె చెల్లించలేదని యజమాని తాళాలు వేశారని, మండల జిల్లా అధికారులకు సచివాలయం ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నిర్మించిన సచివాలయం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారులు దానిని ప్రారంభించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి కొత్తగా నిర్మించిన సచివాలయాన్ని తక్షణమే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

చిరుధాన్యాల ప్రాధాన్యతను గుర్తించాలి

- సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి

ప్రజాశక్తి-వెల్దుర్తి

చిరుధాన్యాల ప్రాధాన్యతను గుర్తించి మన ఆహారంలో క్రమం తప్పకుండా తీసుకుని రోగనిరోధక శక్తిని పెంచుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మీ, వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి సూచించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం వెల్దుర్తి పట్టణంలో రైతు భరోసా కేంద్రం-1లో మండల వ్యవసాయ అధికారి అక్బర్‌బాషా ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. చిరుధాన్యాల ఆవశ్యకతపై బాయ్స్‌హై స్కూల్ , గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు పాత బస్ స్టాండ్ నుండి రైతు భరోసా కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. అధికారులు , రైతులు చిరుధాన్యాలు , చిరుధాన్యాల వంటకాలపై ఏర్పాటు చేసిన స్టాల్‌ను తిలకించారు. జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ప్రభుత్వం చిరుధాన్యాలకు మద్దతు ధర రూ.2500 నిర్ణయించారని, 60 నుండి 75 రోజుల్లో పంట వచ్చే రబిలో పంట వేయబోయే రైతులు ఖరీఫ్ లోనే తప్పనిసరిగా చిరుధాన్యాల సాగు వైపు మొగ్గు చూపాలని తెలిపారు. చిరుధాన్యాలు తినడం వల్ల రోగ నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుందని, రోజువారిగా తప్పనిసరిగా చిరుధాన్యాలను ఆహారంగా తీసుకొని ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్ వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, డాట్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసాద్, విశ్వేశ్వరప్ప, వ్యవసాయ అధికారి, (రాష్ట్ర వ్యవసాయ కమిషనర్) జిల్లా వ్యవసాయ సలహా మండలి పట్టు పరిశ్రమ సభ్యులు సమీర్ రెడ్డి, మోహన్ విజయ్ కుమార్, పత్తికొండ ఎడిఎ, ఎడిఎడిఆర్‌సి వెంకటేశ్వర్లు, బాలవర్ధి రాజు, జడ్‌పిటిసి సుంకన్న, సర్పంచి ముత్యాల శైలజ, సెరికల్చర్ ఆఫీసర్ విజయ్ కుమార్, రైతు భరోసా సిబ్బంది, రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వరలక్ష్మి

కేంద్ర నిరంకుల పాలనకు గుణపాఠం చెప్పాలి

- ఏప్రిల్ 5న భారీగా ఢిల్లీకి తరలి రావాలి

- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు సరైన గుణపాఠంచెప్పి సమాధి కట్టేందుకు కార్మిక, కర్షకులు ఐక్యం కావాలని ఎపిరైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ పిలుపునిచ్చారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న ఢిల్లీకి తరలిరావాలన్నారు. సోమవారం కార్మిక కర్షక భవన్‌లో సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. పిఎస్. రాధాకష్ణ, బి.వీరశేఖర్‌ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ సంపదను గుండు గుత్తగా కార్పొరేట్లకు ఆదానీ , అంబానీలకు అప్పజెప్పడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తన సఫలమైందని, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. దేశంలో మొదటి నుండి వామపక్షాలు, ప్రజా సంఘాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నాయన్నారు. ఈరోజు జరుగుతున్నటువంటి పరిణామాలు డొల్ల కంపెనీలు, సూట్ కేస్ కంపెనీలతో ఆదానీ రూ.లక్షల కోట్ల సామ్రాజ్యం కుప్పకూలి పోతుందని, దీని పర్యావసనం భారత దేశ ప్రజానీకం మీద తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. పేద ప్రజల కష్టార్జితమైన ఎల్ఐసి, బ్యాంకింగ్ రంగంలో ఈ ప్రభావం మరింత ఎక్కువ ఉంటుందని పేర్కొన్నారు. దేశం కోసం ధర్మం కోసం పేరుతో భావోద్వేగాలతో ప్రజలను రెచ్చగొట్టి దేశ ప్రజల ఆస్తిని దొంగలు దొంగలు పంచుకుంటూ ప్రజలను బికారిలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ సంస్థల పరిరక్షణ, రైతు ప్రయోజనాల కోసం కనీస మద్దతు ధర, విద్యుత్ చట్టం వ్యతిరేకంగా ,వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం కోసం, నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళన వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో ఢిల్లీలో తేల్చు కునేందుకు ప్రజాసంఘాలు ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చాయన్నారు. ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలంతా ఢిల్లీకి తరలిరావాలన్నారు. దేశంలో కనీస వేతనాల అమలు కావడం లేదని ,కొత్తగా ప్రవేశపెట్టిన అగ్నిపత్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వమే ధాన్యం సేకరణ చేపట్టాలని, అందరికీ ఉపాధి కల్పించేలా 200 రోజుల పని కల్పించాలని, రూ. 600 దినసరి వేతనం గ్యారెంటీ చేయాలని కోరారు. దేశంలోనే ఆదర్శంగా ఉన్న కేరళ తరహాలో ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు అవసరమైన 14 రకాల వస్తువులను ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. దళితులు బడుగు బలహీన వర్గాల పై దాడులు మహిళలపై దాడులు అరికట్టాలని సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అందరికీ విద్య, వైద్యం అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆ విధమైన పోరాటం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగుతుందని అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజి బాబు, సీనియర్ నాయకులు బి.రామాంజనేయులు, శ్రామిక మహిళా సంఘం నాయకురాలు ఉమా ,ప్రజా సంఘాల జిల్లా నాయకులు విజయ్, సాయిబాబా, ఆదోని వీరన్న, మధు, వెంకట్ రాముడు, రామాంజనేయులు, నాగన్న, జి.ఆంజనేయులు, సూరి, మల్లయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

చిన్నారులతో కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

అందరి సంక్షేమానికి కృషి : హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నామని కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అన్నారు. సోమవారం కర్నూలు నగరంలోని 7వ వార్డ్ మేట్ స్ట్రీట్ 19వ సచివాలయం పరిధిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగనన్నను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. స్థానిక వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి జగనన్న పరిపాలనలోనే డిజిటల్ విద్య బైజుస్ టాబ్స్ అందించారని అన్నారు. సచివాలయ కన్వీనర్లు, స్థానిక వార్డు కార్పొరేటర్ జుబైర్ అహ్మద్ , రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మౌలానా మంజూరు , వైసిపి నాయకులు నవీద్ పర్వీజ్ ,ష్యాట్కబ్, అన్వర్, హుస్సేన్, ఆరిఫ్ ఖాన్, నజీర్, మాలిక్, చంద్ ,ఖలీల్ లతీఫ్, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మ్యాన్ హోల్స్ నోరు తెరిచి ఉన్నా కనీసం ప్రమాద సూచిక కూడా పెట్టకుండా ఉండటం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంది. ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా అని సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్ షరీఫ్ సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కర్నూలు నగరంలోని మూడో వార్డు, క్షత్రిబాఘ్ ఇంటి నెంబరు 34 /59 ముందర మ్యాన్ హోల్ తెరిచి ఉంది. అందులో చిన్నపిల్లలు ఏమరపాటున పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకొని మ్యాన్ హోల్‌ను మూయించాలని కోరారు.

నేడే డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ

కర్నూలు కార్పొరేషన్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారాన్ని కోసం డయల్ యువర్ ఎస్ఇ ఈనెల 31 నిర్వహిస్తున్నట్లు ఎస్ఇ ఎం.ఉమాపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పది గంటల నుండి 11 వరకు నిర్వహిస్తామన్నారు. వినియోగదారులు తమ సమస్యలను 7382614 308 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు.

ప్రపంచానికే ఆదర్శం గాంధీజీ : జెసి

కలెక్టరేట్‌లో గాంధీజీకి నివాళ్లు అర్పిస్తున్న జెసి,తదితరులు

పలుచోట్ల ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించి ప్రపంచానికే మహాత్మాగాంధీ ఆదర్శంగా నిలిచారని జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జెసి,జిల్లా అధికారులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జెసి మాట్లాడుతూ జాతి సమగ్రత, సమైక్యతలను పరిరక్షించేందుకు మహాత్మాగాంధీ అనుసరించిన శాంతియుత మార్గం అందరికి ఆదర్శనీయమన్నారు. గాంధీజీ జీవితాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో నాగేశ్వర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, రమ, అనూరాధ,సిపిఒ అప్పలకొండ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఎదుట

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

సమాజ మార్పుకు గాంధీ మార్గమే స్ఫూర్తిదాయకమని డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు పేర్కొన్నారు. డిసిసి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాహుల్ గాంధీ జోడోయాత్ర పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జాన్ విల్సన్, కాంగ్రెస్ నేతలు బి క్రాంతి నాయుడు, బి.బతుకన్న, ఖాజా హుస్సేన్, ఎస్.ప్రమీల, కాంగ్రెస్ నాయకులు ఉండవెల్లి వెంకటన్న, బివి.సుబ్రహ్మణ్యం, సాంబశివుడు డేవిడ్ పాల్ హరికుమార్ పాల్గొన్నారు.

గాంధీజీ అహింసా మార్గం ఆదర్శం: కమిషనర్

కర్నూలు కార్పొరేషన్ : గాంధీజీ అహింస మార్గం ద్వారా భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి ఆదర్శంగా నిలిచారని కర్నూలు నగరపాలక కమిషనర్ ఎ. భార్గవ తేజ అన్నారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ గాంధీజీ అనుసరించిన బాటలో ప్రతి భారతీయుడు నడవాలని అప్పుడే ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు. డిప్యూటీ కమిషనర్ ఎస్ వి.రమాదేవి, కార్యదర్శి లావణ్య, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఇ శేష సాయి, మేనేజర్ చిన్న రాముడు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్ కార్యాలయంలో

వెల్దుర్తిలో పత్తికొండ ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి వెల్దుర్తి : వెల్దుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జడ్పిటిసి సుంకన్న, ఎంపిడిఒ శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి రంగడు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో

కర్నూలు హాస్పిటల్ : కల్లూరు అర్బన్ చెన్నమ్మ సర్కిల్ లోని టిడిపి కార్యాలయంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి టిడిపి అర్బన్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. నాయకులు కేతూరి మధు, మహేష్ గౌడ్ , రవి ప్రకాష్ రెడ్డి, వెంకటేష్ బాబు, నాగరాజు, డివి చంద్ర, కురువ శేషన్న మైనార్టీ నాయకులు ఖాజా, సులేమాన్, దాసరి వెంకటేశ్వర్లు మద్దిలేటి పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో

అంబేద్కర్ స్ఫూర్తితో విద్యావంతులవ్వాలి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి పౌరుడు విద్యావంతుడయి హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాకర్ల శాంతికుమార్ సూచించారు. బి.తాండ్రపాడులో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్విహించారు. ప్రతి నెల 30న జిల్లా , మండల కేంద్రాల్లో పౌర హక్కుల దినాన్ని నిర్వహించుకోవాలనే చట్టం 1955లో వచ్చిందన్నారు. తద్వారా పౌరులు సమాజంలో అసమానతలను తొలగించుకోవడానికి సివిల్ రైట్స్ డే తోడ్పడుతుందన్నారు. మానిటరింగ్ సెల్ సభ్యులు ఎరుకల రాజు, పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ, ఎంపిటిసి రవి శాస్త్రి , సాయి ప్రదీప్ పాల్గొన్నారు.

పౌరహక్కుల సభలో మాట్లాడుతున్న శాంతి కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న టిజి.భరత్

టిడిపి గెలవడం ఎంతో అవసరం : టిజిభరత్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రంలో టిడిపి గెలవడం ఎంతో అవసరం ఉందని కర్నూలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి టిజి.భరత్ అన్నారు. అధికారంలోకి వస్తే అవసరమైన అన్ని ప్రాంతాల్లో అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేస్తామన్నారు. సోమవారం నగరంలోని 25 వ వార్డు బిర్లాగడ్డలో ఒక్కరోజు అన్న క్యాంటిన్ నిర్వహించారు. అంతకు ముందు సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాలు నిర్వహించారు. టిజి భరత్ మాట్లాడుతూ కర్నూల్లో టీజీవీ సంస్థల తరుపున ఎలాగైతే ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేశామో.. అలానే రాష్ట్రంలో అన్న క్యాంటిన్లను చంద్రబాబు పెట్టారన్నారు. తనకు ఒక్క గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని యువతకు హామీ ఇచ్చారు. భవిష్యత్తు ఎలా ఉండాలో ప్రజలు ఆలోచించుకొని ఓటు వేయాలని సూచించారు. అంతకుముందు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నేతలంతా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బిసి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్, సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, టిడిపి నగర అధ్యక్షుడు గున్నామార్క్, తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షుడు అబ్బాస్, నేతలు రామాంజనేయులు, రాజశేఖర్ యాదవ్, బాలు, మహేష్, చరణ్, పోతురాజురవి, వినోద్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు చింతమాను పల్లెలో వసంతప్ప ఉత్సవాలు

ప్రజాశక్తి సి బెళగల్

సి బెళగల్ మండలం చింతమాను పల్లెలో వెలసిన వసంతప్ప సేవా ఉత్సవ మహోత్సవాలు నేడు ఘనంగా జరగనున్నాయి. నేడు పిండి వంటలతో వెళ్లి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. రేపు ప్రతి ఇంటికి గల వృషభాలతో బండ్లను కట్టుకొని ఊరేగింపుగా వెళ్లి పారువేట వైభవంగా నిర్వహిస్తారు. అందరు ఆహ్వానితులేనని నిర్వహకులు తెలిపారు.

510 లీటర్ల ఊట ధ్వంసం... 25 లీటర్ల సారా పట్టివేత

ప్రజాశక్తి-వెల్దుర్తి

మండల పరిధిలోని ఎల్ బండతండా పరిసర ప్రాంతాల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నాటు సారా తయారీదారులు ఐదుగురిని పట్టుకొని అరెస్టు చేశారు. 510 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 25 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్నారు. గుండాల నాయక్, ముదావత్ స్వామి నాయక్, రాజు నాయక్, స్వామి నాయక్, వెంకటేష్ నాయక్ లను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం డోన్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది , సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు అంబులెన్స్ సేవలు

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి-ఆలూరు

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి జయరామ్

పశువులకు వైద్య సేవలు మరింత విస్తృతం చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ వైఎస్ఆర్ పశు వైద్య అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సంచార పశు వైద్య వాహనంలో మినీ ప్రయోగశాల, హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యం ఉందని తెలిపారు. మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, ఆస్పరి సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, వైసిపి కన్వీనర్ పెద్దయ్య, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, సొసైటీ సిఇఒ అశోక్, ఆలూరు కన్వీనర్ వీరేష్, కోకన్వీనర్ హనుమయ్య, చిప్పగిరి ఎంపిపి భర్త మారయ్య, శివ, నాయుడు, ఆస్పరి ఎడి డాక్టర్ వెంకట సుబ్బయ్య, ఎడి విక్టర్ పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై నిర్లక్ష్యం వద్దు

- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి-ఆదోని

స్పందనలో వచ్చిన అర్జీలను ఏ అధికారి కూడా నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా చూడాలని చెప్పారు. పరిపాలన అధికారి గోవిందుసింగ్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీరామ్ మోహన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌పిఒ నూర్జహాన్, డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి, ఆర్‌టిఒ శివారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ, ఎస్‌డబ్ల్యుఒ సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ, సీనియర్ సహాయకులు రామయ్య పాల్గొన్నారు.

బిఎస్ఎ సర్టిఫికెట్ కలిగి ఉండాలి

- కమిషనర్ గంగిరెడ్డి - వాటర్ ప్లాంట్ల నిర్వాహకులతో సమావేశం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో మాట్లాడుతున్న గంగిరెడ్డి

ప్రతి వాటర్ ప్లాంట్ నిర్వాహకుడూ తప్పనిసరిగా బిఎస్ఎ సర్టిఫికెట్ కలిగి ఉండాలని ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనె 26 నుంచి ప్లాస్టిక్ వినియోగాన్ని రద్దు చేసినందుకు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో పట్టణంలోని వాటర్ ప్లాంట్ల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సరఫరా చేసే వాటర్ బాటిళ్లన్నీ ఐఎస్ఐ ప్రమాణం కలిగి ఉండాలని తెలిపారు. వాటర్ ప్లాంటు నుంచి సరఫరా చేసే ప్రతి క్యాన్‌పై బ్యాచ్ నెంబర్, ఎక్స్‌పైరి తేదీ, ఎప్పటిలోపు వినియోగించాలనే వివరాలు కచ్చితంగా ముద్రించాలని చెప్పారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న పాత వాటర్ క్యాన్ల స్థానంలో కొత్త వాటిని మూడ్రోజుల్లో సమకూర్చుకుని వాటితోనే నీటిని సరఫరా చేయాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వాటర్ ప్లాంట్లను నిర్వహించకూడదని తెలిపారు. ఫిబ్రవరి 1 నుంచి ప్లాస్టిక్ వాటర్ ప్యాకెట్లను సరఫరా, పంపిణీ చేయకూడదని సూచించారు. నిబంధనలు పాటించకపోతే ప్లాంట్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో 'నేషనల్' ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

ప్రతిభ చూపిన విద్యార్థులతో గోపాల్ రెడ్డి

పట్టణంలోని నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు ఇటీవల విజయనగరంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటి రజత పతకం సాధించారని నేషనల్ విద్యా సంస్థల అధినేత జి.గోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. కబడ్డీ పోటీల్లో శ్రావణి, శ్రుతి ఉత్తమ ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించారని తెలిపారు. అండర్-17 అథ్లెటిక్స్ విభాగంలో అనుశ్రీ ప్రతిభ చాటారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను, తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రవి, గోవిందరాజును అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్నీ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, సత్యశ్రీ పాల్గొన్నారు.

ప్రాజెక్టులు నిర్మించి వలసలను నివారించాలి

- హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - కౌతాళం

మంత్రాలయం నియోజకవర్గంలో ప్రాజెక్టులు నిర్మించి వలసలను వివరించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఉరుకుందప్ప, జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం నియోజవర్గంలోని మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొదలకుంట గ్రామంలో వారు ప్రజలతో మాట్లాడారు. నియోజకవర్గం నుంచి వలసలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో పర్యటించి, వలసలకు గల కారణాలు పరిశీలించినట్లు తెలిపారు. తుంగభద్ర నది ఒకవైపు, మరోవైపు తుంగభద్ర దిగువ కాలువ ప్రవహిస్తున్నా సాగునీటి వనరులు అంతంతంగానే ఉన్నాయన్నారు. ఆర్‌డిఎస్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారాయని తెలిపారు. నదీతీరంలో ఎత్తిపోతల పథకాలు ఉన్నా అవి అలంకారంగానే మారాయని చెప్పారు. ఒకటి, రెండు తప్ప చాలా పథకాలు పని చేయని పరిస్థితిలో ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలూ లేకపోవడంతో ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. సారవంతమైన భూములు ఉన్నా సాగునీటి వనరులు లేకపోవడంతో వందల ఎకరాలు వర్షాలపైనే ఆధారంగా ఉన్నాయన్నారు. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి కారణంగా పత్తి, మిరప తదితర పంటలు పూర్తిగా దెబ్బతినడంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. మరోవైపు ఉపాధి అధికారులు కూడా కూలీలకు వేతనాలు అందించడంలో నిర్లక్ష్యంగా ఉండడంతో వలసలు పెరుగుతున్నాయన్నారు. గతేడాది పని చేసిన పనులకు ఇంతవరకు వేతనాలు అందకపోతే, ఉపాధి పనులకు ఎలా వస్తారని ప్రశ్నించారు. పిల్లాపాపలతో

గ్రామస్తులతో మాట్లాడుతున్న శ్రీనివాసులు

బెంగళూరు, గుంటూరు, తెలంగాణ తదితర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా వృద్ధులు కనిపిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం సాగునీటి వనరులను ఉపయోగంలోకి తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఉపాధి అధికారులుకూలీలకు వారం, వారం వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ఎఫ్ మండల బాధ్యులు ఆరిఫ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలను అందిస్తున్న వహాబ్

'నవోదయ' విద్యార్థులకు ప్రిన్స్ వహాబ్ చేయూత

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మండలంలోని మారుమూల ప్రాంతమైన గువ్వలదొడ్డి ప్రభుత్వ పాఠశాల నుంచి నవోదయ ప్రవేశ పరీక్ష కోసం వెళ్లే పేద విద్యార్థులకు పట్టణానికి చెందిన ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు వహాబ్ సోమవారం చేయూతనందించారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కన్వీనర్ ఈడిగ లింగన్న ఆధ్వర్యంలో నవోదయ విద్యకు సంబంధించిన ఆల్ ఇన్ వన్ మెటీరియల్‌తో పాటు నోట్ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు, ఎఆర్ స్పోర్ట్స్ అధినేత వహాబ్, మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మాజీ ఎఒ వైకుంఠవాసు, పిఇటిల సంఘం నాయకులు వెంకటేష్ మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ సహాయ, సహకారాలు ఎప్పటికీ ఉంటాయని, పేద విద్యార్థులకు సహాయం చేయడం సంతృప్తిగా ఉంటుందని తెలిపారు. గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. బువ్వా నరసింహులు, జమీర్, మూర్తి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కోసిగి రూరల్

మండలంలో పాఠశాలకు వచ్చి హాజరు వేసుకుని, విద్యార్థులకు కనిపించి విధులకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బి.రాజు, అధ్యక్షులు అభిషేక్ డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. మండలంలో కొన్ని పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు పాఠశాలలకు వచ్చి పాఠశాలకు వచ్చామన్నట్టుగా విద్యార్థులకు కనబడి హాజరు వేసుకొని విధులకు డుమ్మా కొడుతున్నారని తెలిపారు. అలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంఇఒ 15 రోజులకోసారి పాఠశాలలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు సునీల్, నాయకులు మణికంఠ, రాజు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణ పనులను సర్పంచి దాసరి గోవిందరాజులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాణ్యతకు పెద్దపీట వేసి నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టు దారులను కోరారు. నాసిరకానికి తావు లేకుండా నిర్మిస్తేనే పది కాలాల పాటు దృఢంగా ఉంటాయని తెలిపారు. అలాగే చిప్పగిరికి జల్ జీవన్ పథకం కింద తాగునీటి ట్యాంకు మంజూరయిందని, త్వరలోనే స్థలం పరిశీలించి నిర్మాణ పనులు చేపట్టేలా కృషి చేస్తామని వివరించారు.

పనులను పరిశీలిస్తున్న సర్పంచి దాసరి గోవిందరాజులు

అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెట్టుబడులపై ఆందోళన అక్కర్లేదు

- కడప ఎస్‌డిఎం గిరిధర్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అదాని సంస్థలకు సంబంధించిన షేర్లలో ఎల్ఐసి పెట్టుబడులపై ఆందోళన అక్కర్లేదని కడప ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అదాని గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో, ఈక్విటీ, డెట్ కింద ఎల్ఐసి మొత్తం హోల్డింగ్ డిసెంబరు 31, 2022 నాటికి రూ.35,917.31 కోట్లు అని తెలిపారు. అదాని గ్రూపు అన్ని కంపెనీల కింద కొన్ని ఏళ్లుగా ఎల్ఐసి కొనుగోలు చేసిన ఈక్విటీ మొత్తం విలువ రూ.30,127 కోట్లు అని చెప్పారు. జనవరి 27, 2023న మార్కెట్ వేళలు ముగిసే సమయానికి దీని మార్కెట్ విలువ రూ.56,142 కోట్లు అని వివరించారు. ఇప్పటి వరకు అదారి గ్రూప్ కింద పెట్టుబడి మొత్తం రూ.36,474.78 కోట్లు అని, ఇవి హడావుడిగా చేసిన పెట్టుబడులు కావని, కొంత కాలం పాటు జరిగాయని చెప్పారు. అదాని డెట్ సెక్యూరిటీల్లో, ఎల్ఐసి కలిగి ఉన్న అన్ని సెక్యూరిటీల క్రెడిట్-రేటింగ్-ఎఎ కంటే ఎక్కువని, అంటే చాలా భద్రమైన పెట్టుబడులని తెలిపారు. ఎల్ఐసి పెట్టుబడులన్నీ, అన్ని జీవిత బీమా కంపెనీలకు వర్తించే విధంగా ఐఆర్‌డిఐఎ పెట్టుబడి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని చెప్పారు. సెప్టెంబరు 30, 2022 నాటికి ఎల్ఐసి నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ.41.66 లక్షల కోట్లు అని తెలిపారు. అదాని గ్రూపులో ఎల్ఐసికి ఉన్న పెట్టుబడుల మొత్తం విలువ, ఎల్ఐసి నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువలో కేవలం 0.975 శాతం మాత్రమేనని వివరించారు. ఎల్ఐసి 66 ఏళ్లుగా కచ్చితమైన పెట్టుబడి ఫ్రేమ్‌వర్క్‌ను అనుసరిస్తూనే ఉందన్నారు. ఎల్ఐసి దీర్ఘకాలిక దృక్పథంతో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. ఎల్ఐసి సెప్టెంబర్ 2022 నాటికి ఎల్ఐసి సాల్వెన్సీ మార్జిన్ లక్ష్యమైన 160 శాతం కంటే చాలా ఎక్కువగా ఉండడం సానుకూలమైన అంశమని తెలిపారు. ఎల్ఐసి తన పాలసీదారుల, వాటాదారుల ఆర్థిక భద్రత కోసం జాగ్రత్తగా, బాధ్యతగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు, ఇన్వెస్టర్లు, పాలసీదారులు గుర్తించాలని కోరారు.

మెగా డీఎస్సీని ప్రకటించాలి

- పోస్టుల సంఖ్యను పెంచాలి
- ఎమ్మెల్సీకి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాష్ట్రంలో మెగా డీఎస్సీని ప్రకటించి, పోస్టుల సంఖ్యను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అజిత్, డివైఎఫ్ఐ మండల నాయకులు వీరేంద్ర కోరారు. సోమవారం పట్టణంలోని ఎంఎస్ నగర్ జడ్‌పి హైస్కూల్‌కు వచ్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో లక్షల మంది నిరుద్యోగులు టిటిసి, బిఇడి పూర్తి చేసి డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌జిటిలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఇచ్చి సర్దుబాటు చేస్తోందని చెప్పారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు భారీగా కోత పడే ప్రమాదం ఉందని తెలిపారు. రేషనలైజేషన్ పేరిట 3, 4, 5వ తరగతులను హైస్కూళ్లలో విలీనం చేశారని చెప్పారు. ఇప్పటికే చాలా మంది నిరుద్యోగులు గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు, పట్టణాలకు వచ్చి కోచింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. చాలామంది నిరుద్యోగుల ఆశలకు గండిపడిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి స్పందిస్తూ... నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

హత్యకేసు నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

భార్యను, అత్తను హత్య చేసిన కేసులో నిందితుని అరెస్టు చేసినట్లు ఆదోని డీఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. సోమవారం పోలీసు స్టేషన్‌లో నిందితుని ప్రవేశపెట్టి మాట్లాడారు. ఈనెల 27న పెద్దకడబూరు మండలం జాలవాడి గ్రామంలో కురువ చిన్న నాగరాజు మద్యం తాగి భార్యను, అత్తను హత్య చేశాడని తెలిపారు. అతని కుమార్తె చైత్ర ప్రసన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు చెప్పారు. రాగిమాన్ దొడ్డి గ్రామం ఎల్ఎల్‌సి కెనాల్ వద్ద నిందితుని పట్టుకుని, హోండా యూనికాన్ మోటార్ సైకిల్, ఎరుకలి కొడవలిని సీజ్ చేసినట్లు తెలిపారు. పెద్దకడబూరు ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1 st ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: ADONI
O.S. 398 / 2021

Between
Harijana Bheemaiah & 2 others. ...Plaintiff
And
Smt.Susheelamma & 8 others. …Defendants

SUMMONS TO DEFENDANTS 1 TO 3

1.Smt.Suseelamma W/o Marriswamy House-wife, R/o Vandagallu Village, Kosigi Mandal, Kurnool District.
2.Smt.Kalpana W/o Lakshmikantha Reddy, House-wife, R/o Vandagallu Village, Kosigi Mandal, Kurnool District.
3.Suryakantha Reddy S/o Mahadeva Reddy, Farmer, R/o Peapully village & Mandal, Kurnool District.

Whereas the above named Plaintiffs have filed the above suit for Specific Performance against the defendants (for executing a regular Registered Sale Deed in favour of the plaintiffs) in respect of the plaint schedule property. You are hereby directed to appear before this Hon'ble Court in person or through an Advocate on 13/02/2023 at 10.30 A.M., failing which, the matter will be heard and decided in your absence.

J.Chandra Mohan Goud,
M.Babu Saheb,
D.Nagendra,
Advocates for the Plaintiffs,
Adoni-518 301.

వాలంటీరు వ్యవస్థతో ప్రతి ఇంటికీ లబ్ధి

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి
- మాంత్రికిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

వాలంటీరు వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మాంత్రికి కొత్తూరులో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, వీధి దీపాలు, డ్రెయినేజీ, రోడ్ల సమస్యలపై ఆరా తీశారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, ప్రస్తుతం వాలంటీరు వ్యవస్థ ద్వారా అందరికీ ఇంటి వద్దకొచ్చి సేవలందిస్తున్నట్లు తెలిపారు. మాంత్రికి గ్రామంలో నెలకొన్న విద్యుత్ స్తంభాలు, డ్రెయినేజీ కాలువల సమస్యలన్నింటినీ త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో సచివాలయ నిధులు రూ.20 లక్షలతో పనులు పూర్తి చేయాలని తెలిపారు. మాంత్రికి

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

గ్రామంలో నూతన సచివాలయ భవనాన్ని రూ.25 లక్షలతో, రైతు భరోసా కేంద్రాన్ని రూ.21.80 లక్షలతో, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాన్ని రూ.18 లక్షలతో ప్రారంభించారు. రాష్ట్ర లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్లు మంజుల, రేణుక, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, మాంత్రికి సర్పంచి బసవరాజు, ఎంపిటిసి హనుమంతు, ఎంపిడిఒ గీతావాణి, ఎఒ పాపిరెడ్డి, పంచాయతీ అధికారులు ఖాదర్ బాషా, డిఇఇ మాలిక్, ఎఇ మల్లయ్య, హౌసింగ్ బోర్డు అధికారి తిక్కన్న, ఆర్ఐ జయరాం రెడ్డి, వైసిపి మహిళా నాయకులు శ్రీలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు రామలింగేశ్వర యాదవ్, గిడ్డయ్య, కొత్తూరు రామాంజి, తిప్పన్న, విరుపాక్షి, కోలప్ప, శంకర్, ఈరప్ప, లక్ష్మీనారాయణ, తాయన్న, పీటర్, చిన్న ఈరన్న పాల్గొన్నారు.

పెద్దహరివాణం పిహెచ్‌సికి మహర్దశ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి పెద్దపీట వేశారు. ఇప్పటికే అన్ని పిహెచ్‌సిలను ఆధునీకరించి వైద్యులు, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులోకి తెచ్చారు. అందులో భాగంగా మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో చేపట్టిన నూతన పిహెచ్‌సి ప్రారంభానికి సిద్ధమైంది. ప్రతి నెలలో రెండు సార్లు 104 వాహనాల ద్వారా గ్రామ సచివాలయాల వద్ద రోగులు, వృద్ధులు, గర్భిణులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతి మండలానికీ ఒక 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచారు. ప్రతి పిహెచ్‌సిలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల ద్వారా ప్రసవం అనంతరం తల్లీబిడ్డను సురక్షితంగా ఇంటికి చేరుస్తున్నారు. అలాగే 'ఫ్యామిలీ డాక్టర్' విధానంతో రోగుల ఇంటి వద్దకే వైద్య, ఆరోగ్య సిబ్బంది వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయా కార్యక్రమాలపై రోగులు, గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనారోగ్యంతో తలారి మృతి

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని నాగలదిన్నె గ్రామ తలారి లక్ష్మన్న సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ తహశీల్దార్ రఘువీరా గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తలారి లక్ష్మన్న రెవెన్యూ శాఖ ద్వారా గ్రామస్తులకు మంచి సేవలు అందించారని తెలిపారు. లక్ష్మన్న కుటుంబానికి రెవెన్యూ శాఖ అందుబాటులో ఉండి, వారికి చేయాల్సిన సహాయాన్ని చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట ఆర్ఐ జక్రియా ఉన్నారు.

ఆర్‌బికె ఛానెల్‌పై అవగాహన

ప్రజా శక్తి హాలహర్వి

రైతులకు ఆర్‌బికె ఛానెల్ గురించి ఎఒ శివశంకర్ సోమవారం అవగాహన కల్పించారు. ఈ ఛానెల్‌లో రైతులకు సంబంధించి పత్తి, మిరప, పప్పు శనగ, కంది తదితర పంటల గురించి అవగాహన కల్పించారు. మందులు ఎలా వాడాలో ఉంటుందని చెప్పారు.

కీర్తించదగ్గ వ్యక్తి గాంధీ...

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రపంచంలో కీర్తించదగ్గ వ్యక్తి మహాత్మ గాంధీ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని సత్యం, అహింస మార్గాల ద్వారా గడగడలాడించిన గాంధీ సిద్ధాంతాలను స్మరించుకుంటూ నేటి యువత ముందుకెళ్లాలని కోరారు. టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్, టిడిపి నందవరం నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, పట్టణ మైనార్టీ నాయకులు ఫరూక్, కటారి రాజేంద్ర పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

ఆదోని(రూరల్) పట్టణంలోని వైసిపి

ఆదోనిలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయ మనోజ్ రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, రాష్ట్ర డైరెక్టర్లు మంజుల, రేణుక, కౌన్సిలర్లు చిన్నా, చలపతి, బిటి.లక్ష్మన్న, మధుసూదన్ శర్మ, గోవిందు, నాయకులు పాల్గొన్నారు. పెద్దహరివాణం గ్రామంలో గ్రామ పెద్దలు ఆదినారాయణ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చిప్పగిరి** గ్రంథాలయ కార్యాలయంలో గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అహింస, సత్యాగ్రహాలే గాంధీకి అఖండ విజయాలుగా, శాంతియుతంగా నడవాలని, అలా ముందుకెళ్లారని తెలిపారు. విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు సన్మానం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రెండోసారి ఉత్తమ సేవాపత్రం అందుకున్న ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్‌ను పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కారం కోసం కృషి చేసే వ్యక్తి ప్రవీణ్ కుమార్ అని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని చెప్పారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ సేవా పత్రం అందజేయడం అభినందనీయమని కొనియాడారు. తమ వంతుగా ఆయనకు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశామని తెలిపారు. ఇఒఆర్‌డి నాగేష్, ఎఒ బాబు భాస్కర్, పంచాయతీరాజ్ ఎఇ మణిశంకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు టి.వెంకటేష్, కిరణ్, బి.వెంకటేశ్వర్లు, తోటయ్య, సోమేష్, రామదాస్, సీనియర్ సహాయకులు రహిమాన్, మధు, కాంట్రాక్టర్లు కౌలుట్లయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఎంపిడిఒను సన్మానిస్తున్న సిబ్బంది

ఇంటిని లాడ్జిగా మార్చిన వ్యక్తిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మంత్రాలయం

నివాసాల మధ్య ఉన్న ఇంటిని లాడ్జిగా మార్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు తహశీల్దార్ చంద్రశేఖర్‌కు, ఎస్ఐ వేణు గోపాల్ రాజుకు ఫిర్యాదు చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలో అర్జీ అందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కె.కల్యాణి, సి.అంజినమ్మ మాట్లాడారు. స్థానిక రామచంద్ర నగర్ కాలనీలోని 12వ వార్డులో అశ్వత్థ నారాయణ శెట్టి కొత్తగా నిర్మించిన ఇంటిని కుటుంబాలకు బాడుగకు ఇచ్చేవారని తెలిపారు. ఇటీవల జనవరి నెల నుంచి ఇంటిని లాడ్జిగా మార్చి బాడుగకు ఇస్తున్నారని చెప్పారు. ఈ అంశంపై పంచాయతీ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం అనుమతి పొంది వ్యాపారం కోసం లాడ్జిగా మార్చడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని అశ్వత్థ నారాయణ శెట్టిపై చర్యలు తీసుకోవాలని కోరారు. శారద, శ్రావణి, భారతి, ఆశాబేగం, గబ్బూరు చిన్న భీమ, రాఘవేంద్ర, గురు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ఆర్‌టిసి కాలనీ 20వ వార్డులో వివిధ పనులకు సోమవారం శంకుస్థాపన చేశామని మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి, వైసిపి నాయకులు జయమనోజ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జయ మనోజ్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి డ్రెయినేజీ రోడ్ల ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా దాదాపు రూ.10 లక్షలతో పనులు చేయిస్తున్నామన్నారు. మండగిరి ఇన్‌ఛార్జీ మల్లయ్య, టెలిఫోన్ చంద్ర, 20వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి, 19వ వార్డు కౌన్సిలర్ చలపతి, 18వ వార్డు కౌన్సిలర్ చిన్న, వైసిపి నాయకులు మధుబాబు పాల్గొన్నారు.

ఇఒఆర్‌డికి సన్మానం

ప్రజాశక్తి- దేవనకొండ

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత ఇఒఆర్‌డి సూర్యనారాయణను ఎంపిడిఒ గౌరీ దేవి ఆధ్వర్యంలో సోమవారం సచివాలయ కార్యదర్శులు సన్మానించారు. ఈ సందర్భంగా ఇఒఆర్‌డి సూర్యనారాయణను శాలువా, పూలమాలలతో సన్మానించి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఇఒఆర్‌డిని సన్మానిస్తున్న కార్యదర్శులు

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

యువతకు భరోసా.. 'యువగళం'

- టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఆస్పరి

యువతకు భరోసా ఇవ్వడానికే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం పాదయాత్ర' చేపట్టినట్లు టిడిపి సీనియర్ నాయకులు తిమ్మన్న, ఎంపిటిసి రహంతుల్లా, యువ నాయకులు సతీష్ తెలిపారు. సోమవారం స్థానిక గాంధీ పార్కులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు ప్రజలు పడుతున్న బ్రహ్మరథం చూసి వైసిపి నాయకుల్లో వణుకు మొదలైందని తెలిపారు. పాదయాత్రను అడ్డుకోవడానికి వైసిపి ప్రభుత్వం జిఒ 1ని తెచ్చిందని మండిపడ్డారు. ఇలాంటి జిఒలు ఎన్ని తెచ్చినా చంద్రబాబు రోడ్ షోలు, పాదయాత్రకు వచ్చే జన ప్రభంజనాన్ని ఆపలేరన్నారు. టిడిపి నాయకులు ముత్యాల రెడ్డి, అంజినయ్య, నాగన్న, ఈశ్వర్, తెలుగు యువత తాలూకా కార్యదర్శి రామాంజినేయులు, మండల కార్యదర్శి మహేష్, తెలుగు యువత నాయకులు నాగేంద్ర, మహేష్, వీరేష్, మహబూబ్, మహానంది, మారేష్, విజయ్, లోకేష్ పాల్గొన్నారు.

కోలుకోలేక రైతు మృతి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని బంటుపల్లి గ్రామానికి చెందిన రైతు పెద్ద సంజన్న (60) కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందారు. పోలీసులు, గ్రామస్తుల వివరాల మేరకు... మృతుడు పెద్ద సంజన్న తనకున్న 5 ఎకరాల పొలంలో పంటలు సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. పంటల పెట్టుబడి కోసం రూ.8 లక్షలు అప్పులు చేశారు. పంట దిగుబడులు సక్రమంగా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక శనివారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కోలుకోలేక మృతి చెందారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కరివేములలో డెంగీ కేసు నమోదు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కరివేముల గ్రామంలో డెంగీ కేసు నమోదయినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. సోమవారం గ్రామంలో కేసు వచ్చిన ప్రాంతంలో దోమల నివారణకు స్ప్రేయింగ్ చేయించారు. పంచాయతీ కార్యదర్శి విమల, హెల్త్ సూపర్‌వైజర్లు ఈశ్వరయ్య, శ్రీధర్, ఉమాదేవి పాల్గొన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.P. NO. 37/ 2022

G.వెంకటేష్. ...అర్జీదారు
-Vs-
T.వెంకట్రాముడు వగైరా. ...రెస్పాండెంట్లు

1,6,9,10,12,13,17,20,21,22,24,26,31,34,37,38,39, రెస్పాండెంట్లకు నోటీసులు U/S 6,7,10,11,12 మరియు 13 ప్రావిజినల్ ఇన్‌సాల్వెన్సీ యాక్ట్ ప్రకారం నోటీసులు

1.T.వెంకట్రాముడు, వ్యాపారం, ఇంటి నెం.2-33, ఉల్లిందకొండ, కర్నూలు.
6. విజయబాబు, వ్యాపారం, ఇంటి నెం.4-1-3, కందేరి వీధి, కర్నూలు.
9.షెక్ షావలి, ఇంటి నెం.31-4-2, కందేరి వీధి, కర్నూలు.
10.నగరి.విశాలాక్షి, ఇంటి నెం.44-6, బోయగేరి, ఆదోని.
12.P.E. నాయుడు, ఇంటి నెం.3-45-3, R.T.C బస్ స్టాండ్ దగ్గర, నందికొట్కూరు.
13.G. శ్రీలక్ష్మీ, ఇంటి నెం.43-5, గోకర్‌జండా ఏరియా, ఆదోని.
17. P. ఇస్మాయిల్ బాషా, ఇంటి నెం.45-35-1-2, V.R. కాలనీ, కర్నూలు.
20.షెక్ మునీర్ బాషా, ఇంటి నెం.45-2, ప్రాత కోట గ్రామం, నందికొట్కూరు, కర్నూలు జిల్లా.
21.దస్విత్, ఇంటి నెం.35-3, రామన్ స్కూల్ దగ్గర, కోడుమూర్ గ్రామం, కర్నూలు జిల్లా.
22.P. సలీం, ఇంటి నెం.3-56, బాషా స్ట్రీట్ దగ్గర, కర్నూలు.
24.కట్టా. అయ్యప్ప, ఇంటి నెం.3-67, అరికేర గ్రామం, ఆలూరు (మం), కర్నూలు జిల్లా.
26.K. వెంకటేశ్వర్లు, ఇంటి నెం.34-2, ఇందిరాగాంధీ, కర్నూలు.
31. K. విజయకుమార్, ఇంటి నెం.23-1, వివేకనందా స్కూలు దగ్గర,ఆదోని,కర్నూలు జిల్లా.
34. అమీనా, ఇంటి నెం.35-2, పాతబస్టాండ్ దగ్గర, బాషా స్ట్రీట్, కర్నూలు సిటీ.
37.షెక్. నూర్ అహ్మద్, ఇంటి నెం.45-2-5, కొత్త పేట, దగ్గర, కర్నూలు సిటీ.
38.S. క్రిష్ణాజీ రావు, ఇంటి నెం.24-9-4, N.R.పేట, దగ్గర, కర్నూలు సిటీ.
39.R. పరిమళ, ఇంటి నెం.24-4-2, బాషా స్ట్రీట్ దగ్గర, కర్నూలు.

పై నంబరు దావా I.P. లో అర్జీదారు తనను దివాళ దారుగా తీర్మానించమని కోరుతూ దివాళ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో పై రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 02-03-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూ లముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 02-03-2023

T. ప్రభాకర్,
C.శాంతమూర్తి,
C.పవన్ కుమార్,
అర్జీదారు పరం న్యాయవాదులు,
కర్నూలు.

భీష్మ ఏకాదశి వేడుకలు విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

ప్రతి సంవత్సరం కొలనుభారతి క్షేత్రంలో జరుగుతున్న భీష్మ ఏకాదశి వేడుకలను విజయవంతం చేయాలని శ్రీ శారదా పీఠాధిపతులు శివయోగేంద్ర సరస్వతి స్వామి తెలిపారు. సోమవారం కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కులం కొలను భారతీ క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ పురోహితులు స్వామికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి అమ్మవారి సన్నిధిలో పలు విశేష పూజలు చేశారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొలను భారతి క్షేత్రంలో శ్రీ సద్గురు సరస్వతి నారాయణస్వామి ఆశీస్సులతో భీష్మ ఏకాదశి వేడుకలు జరుపుతున్నామన్నారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి నెల 3,4 తేదీలలో భీష్మ ఏకాదశి వేడుకలు జరుగుతాయన్నారు. ఈ వేడుకలకు పలు ప్రాంతాల నుంచి పాల్గొనే భక్తుల కోసం పలు రకాల సౌకర్యాలను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - ప్యాపిలి

విజయ పాల డెయిరిలలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకో వాలని సిఐటియు మండల కార్యదర్శి అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా విజయ పాల డెయిరిలో పనిచేస్తున్న కార్మికులను నోటీసులు ఇవ్వకుండా తొలగించడం అన్యాయం అన్నారు. వెంటనే విధుల్లో నుంచి తొలగించిన తొమ్మిది మంది కార్మికులను ఉద్యోగాల్లోకి తీసుకొని వారిని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలనన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషన్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలెం శ్రీనివాసులు, షేక్.ఇలియాజ్, వీఆర్ఏ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఓబులేష్, రామ నాయుడు, రవికుమార్, జాఫర్, సంతోష్, ఫారుక్, మొహమ్మద్, బాష, తదితరులు పాల్గొన్నారు.

దస్తగిరి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

బనగానపల్లె : ఎస్ఐ శంకర్ నాయక్ దూషించడంతోనే మనస్థాపం చెంది పురుగు మందు తాగి మృతి చెందిన దస్తగిరి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియం సుబ్బారాయుడు, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పూలరాజు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ దస్తగిరి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రతి నెలా 30న పౌర హక్కుల దినోత్సవం

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లాలో ప్రతినెలా 30వ తేదీని పౌర హక్కుల దినోత్సవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామాన్ ఆయా శాఖల అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు చిటికెల సలోమి ప్రతినెలా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, అందుకు తగ్గట్టు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆమె విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ ఎపి ప్రభుత్వం జిఒ ఎంఎస్ 128 ప్రకారం ప్రతి నెల 30వ తేదీని (ఫిబ్రవరిలో 28వ తేదీ) పౌర హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఆర్ఒ, ఎంపిడిఒ, ఎంపిపి, సాంఘిక సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ అధికారులు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి తదితర మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఫిర్యాదు

నంద్యాల కలెక్టరేట్ : విద్యార్థులకు సరైన మెనూను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న బొమ్మలసత్రం ఎస్సీ హాస్టల్ వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జెసికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన జెసి వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణిని ఆదేశించారు.

స్పందన దరఖాస్తులను పరిష్కరించండి : జెసి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బియాండ్ ఎస్ఎల్ఏలో వున్న స్పందన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వినతులు జెసి స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులపై తహశీల్దారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలన్నారు. పెండింగులో వున్న కోర్టు కేసులకు కౌంటర్ ఫైల్ చేయడంతో పాటు మధ్యంతర, తుది ఉత్తర్వులను వెంటనే అమలు పరచాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన

నంద్యాలలోని బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతులు వెల్లువలా వచ్చాయి. జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను జిల్లా ఎస్పీ తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కువగా సివిల్, అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు మొదలగు ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఆర్.రమణ, ఎస్సీ /ఎస్టీ సెల్ డీఎస్పీ రామంజి నాయక్ దిశా పోలీస్ స్టేషన్ దిశ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి మారుతీ రావు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి

పజాశక్తి - నంద్యాల

పేదలకు సేవ చేయడంలోనే ఎంతో సంతృప్తినిస్తుందని శిల్పా మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డ్‌లో సోమవారం శిల్ప మహిళా సంఘం ఆధ్వర్యంలో బ్యాంక్ చైర్ పర్సన్ నాగినిరవి సింగారెడ్డి 127 మంది మహిళలకు రూ. 15 లక్షల రుణాలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

ఎర్రగుడిదిన్నెలో అభివృద్ధి పనులు పూర్తి

- పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి

రుద్రవరం : మండలంలోని ఎరుగుడిదిన్నె గ్రామంలో ప్రారంభోత్సవానికి అభివృద్ధి పనులు సిద్ధంగా ఉన్నాయని పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎర్రగుడిదిన్నె గ్రామంలో ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.19 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్, రూ. 20 లక్షలతో జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. వీటిని త్వరలోనే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.

కవి కొప్పుల ప్రసాద్‌కు సేవా స్పందన పురస్కారం

ప్రజాశక్తి - నంద్యాల

స్పందన ఈదా ఫౌండేషన్ 3వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా బ్రహ్మ కుమారి శాంతి సరోవర్, హైదరాబాద్‌లోని నేను సైతం కార్యక్రమంలో పాల్గొని 'నేటి యువత ఆత్మహత్యల నివారణకు సమాజం, తల్లిదండ్రుల పాత్ర' అంశంపై సదస్సు పాల్గొని ఉపన్యసించినందుకు నంద్యాల రచయిత కొప్పుల ప్రసాద్‌కు సేవా స్పందన పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం స్పందన ఈదా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఈదా శామ్యూల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నలంద కళాశాలల యాజమాన్యం రామ సుబ్బయ్య, రామ్మోహన్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, ఏబిఎల్ రెడ్డి , కళాశాలకు చెందిన లెక్చరర్స్ , మల్లేశ్వర రెడ్డి స్కూల్ కరస్పాండెంట్ మల్లేశ్వర రెడ్డి , కళ్యాణ్ , అంతర్జాతీయ శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రనాథ్ , డాక్టర్ రవికృష్ణ, కవులు అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర, మహబూబ్ బాషా, కళాశాల లెక్చరర్స్ తదితరులు అభినందించారు.

రామ సుబ్బారెడ్డికి కలెక్టర్ అభినందన

నంద్యాల కలెక్టరేట్ : అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం-2023 పురస్కరించుకొని దేశంలో వివిధ ప్రాంతాల్లో చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలుపుతూ వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రోగ్రాంలో నంద్యాల వాసి కె.వి రామసుబ్బారెడ్డి చిరుధాన్యాలలో చేస్తున్న వివిధ కార్యక్రమాలను ప్రస్తావించారు. ఇక్కడ పండిస్తున్న చిరుధాన్యాలను ప్రాసెసింగ్ చేస్తూ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి వివిధ దేశాలకు పంపిస్తున్న దానిని ప్రధానమంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వివిధ చిరుధాన్యాలను సాగు చేయడంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల వారి సహకారంతో మొదలుపెట్టామని, వాటికి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయుటకు ప్రాసెసింగ్ ప్లాంట్‌లు కూడా జిల్లెల్ల గ్రామంలో ఏర్పాటు చేసుకొని, వాటిని వివిధ దేశాలకు పంపిస్తున్నట్లు తెలిపారు. దీనిని పురస్కరించుకొని కలెక్టర్ రామ సుబ్బారెడ్డి చేస్తున్న కృషిని కొనియాడుతూ సత్కరించారు. కార్యక్రమంలో డిఏఓ మోహన్ రావు, చిరుధాన్యాల శాస్త్రవేత్త నరసింహులు, ఆర్టికల్చర్ ఆఫీసర్ నాగరాజు పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు ఘనంగా సన్మానం

ప్రజాశక్తి - నంద్యాల

ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ ఫర్ ఉమెన్ ఛాంపియన్షిప్‌లో రామకృష్ణ విద్యార్థులు విజేతలుగా (తృతీయ స్థానం) నిలిచినందుకు వారిని స్థానిక శ్రీరామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్. జి. హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఫౌండర్ ఆఫ్ శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ ఇన్స్టిట్యూషన్ దస్తగిరి రెడ్డి, అనస్థీషియా డాక్టర్ రవికృష్ణ, ప్రిన్సిపల్ కె.బి.వి సుబ్బయ్య, ఎస్టేట్ మేనేజర్ జి.ప్రగతి రెడ్డి, కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో తమ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానంలో రావడం చాలా విశేషమన్నారు. ప్లేయర్స్‌కు టోర్నమెంట్ తరపున లక్ష రూపాయలు బహుమతి వచ్చిందని తెలిపారు. వచ్చే టోర్నమెంట్‌లో మొదటి స్థానంలో రావాలని సూచించారు. దీనికి కారణమైన హేమంత్ రెడ్డిని అభినందించారు. కళాశాల తరపున ప్రతి ప్లేయర్‌కు రూ. 10 వేలు, బహుమతి చైర్మన్ అందచేశారు. కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ కష్టపడకపోతే జీవితంలో దేనినీ సాధించలేమని, కృషితో పాటు శిక్షణ ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన ప్లేయర్స్‌కు శుభాశీస్సులు తెలిపారు. కెవివి సుబ్బయ్య మాట్లాడుతూ 12 సంవత్సరాల తర్వాత రాయలసీమ యూనివర్సిటీ నుంచి విజేతలుగా రావడం, అందులో రామకృష్ణ విద్యార్థులు ఉండడం ఎంతో గర్వకారణమన్నారు. ఎస్టేట్ మేనేజర్ ప్రగతి మాట్లాడుతూ కళాశాలలో షటిల్ బ్యాడ్మింటన్ ఆడుకోవడానికి సదుపాయం ఉందని, కానీ ఏ ఒక్క విద్యార్థిని వినియోగించుకునేవారు కాదని, ఇప్పుడు మీ వల్ల ఏకంగా 40 మంది విద్యార్థినులు రోజు వచ్చి బ్యాడ్మింటన్ ఆడుతున్నారని, దానికి కారణం మీరేనని తెలియచేశారు.

వెలుగోడు రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

సమస్యలపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే

వెలుగోడు : స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాలని అధికారులకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని సిపి నగర్ ద్వారక నగర్, లక్ష్మి నగర్ ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వార్డులలో సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వెలుగోడు రిజర్వాయర్‌లో 80-100 ఎంఎం కొలమానం (సైజు) చాప పిల్లలను ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా, కట్ల, రోహు, మిరియాల, ఎర్రమోసు,తెల్లమోసు,బొచ్చె చాపలను ఎమ్మెల్యే నీటిలోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో అమానుల్లా, డిటి శ్రీనివాసులు, ఇఓఆర్‌డి వెంకటరెడ్డి, హౌసింగ్ ఏఇ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఏఈ రవీంద్రనాయక్, ఏవో సునీత, మత్స్యకారు అభివృద్ధి అధికారి భరత్లాల్ నాయక్, నాయకులు అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు సర్పంచ్ జయపాల్, మండల ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్, లాడెన్ ఖాదర్ వలి, మదీనా షంషేర్, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రబీ ఈ క్రాప్ పంట నమోదు చేసుకోండి

కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలంలో రైతులు రబీ ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి పవన్ కుమార్ తెలిపారు. సోమవారం కొలిమిగుండ్లలో ఈ క్రాప్ నమోదును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో12 వేల ఎకరాలు సాగు చేశారని, ఇప్పటి వరకు 10,330 ఎకరాలు ఈ పంట నమోదు చేశారని, మిగిలిన రైతులు కూడా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు.

ఎరువుల దుకాణం లైసెన్స్ రద్దు : ఎఒ

రుద్రవరం : మండలంలోని యల్లావత్తుల గ్రామంలో గఫారియా ఎరువుల దుకాణం లైసెన్సు రద్దు చేసినట్లు వ్యవసాయ అధికారి బి.జ్యోతి తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ గఫారియా ఎరువుల దుకాణంలో యూరియా ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధికంగా విక్రయిస్తున్నట్లు పెద్దకంబలూరు రైతు ఎర్రం హరి నారాయణ రెడ్డి ఫిర్యాదు చేశాడన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 23న గఫారియా ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశామన్నారు. పెద్దకంబలూరు, యల్లావత్తుల గ్రామాల రైతులను విచారించగా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు చెప్పారని, బిల్లులో ఒక ధర కనబరిచి ఫోన్ పే ద్వారా అదనంగా డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. దుకాణంలో బిల్లు బుక్కులు, ఇన్వాయిసులు, తదితర రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుకాణం లైసెన్సు రద్దు చేశామన్నారు. ప్రస్తుతం దుకాణంలో ఉన్న మందులను సీజ్ చేశామని, 30 రోజుల వరకు యజమాని ఆ మందులను విక్రయించరాదన్నారు. గ్రామాలలో ఎరువులు, మందుల దుకాణాలలో ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినట్లు ఫిర్యాదు వస్తే లైసెన్సును రద్దు చేస్తామని డీలర్లను హెచ్చరించారు.

చికిత్స పొందిన షేక్ రఫిక్‌తో కిమ్స్ వైద్యులు

కిమ్స్‌లో సంక్లిష్టమైన శస్త్రచికిత్స

రోడ్డు ప్రమాదంలో ముక్కలు ముక్కలుగా విరిగిన ఎముకలు

తీవ్రంగా దెబ్బతిన్న బంతిగిన్నె కీలు, ఆలంబన ఎముక

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తుంటి బంతిగిన్నెకీలు బాగా దెబ్బతిన్న షేక్ రఫీక్ అనే యువకుడికి కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి, అతడి సొంతకాళ్లపై నడిపించారు. బంతిగిన్నె కీలుతో పాటు, దానికి ఆలంబనగా ఉండే ఎముక (నెక్) కూడా దెబ్బతిన్న ఈ యువకుడి కేసును తీసుకోవడానికి పలువురు వైద్యులు నిరాకరించగా, కర్నూలులో మాత్రం విజయవంతంగా నయం చేయడం విశేషం. ఇందుకు సంబంధించిన వివరాలను కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి చెందిన ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ పి. కిరణ్‌కుమార్, డాక్టర్ గణేశ్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం....ఇటీవల "షేక్ రఫీక్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కదల్లేని పరిస్థితిలో ఉన్న అతడిని వేర్వేరు నగరాల్లోని వివిధ ఆస్పత్రులకు తీసుకెళ్లినా, అతడి ప్రమాద తీవ్రత దష్ట్యా ఎవ్వరూ కేసు తీసుకోవడానికి అంగీకరించలేదు. దాంతో చివరకు కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ ఎంఆర్ఐ తీసి చూస్తే అతడి తుంటి ఎముకలోని బంతిగిన్నె కీలుతో పాటు. దానికి ఆధారంగా ఉండే ఎముక (ఫెమర్ హెడ్, నెక్) కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. అవి దాదాపుగా ముక్కలు ముక్కలుగా విరిగిపోయాయి. ఇలాంటి పరిస్థితిలో ముందుగా ఆ ఎముకలకు రక్తప్రసారాన్ని కాపాడుతూ, సేఫ్ సర్జికల్ డిస్‌లొకేషన్ అనే అరుదైన ప్రక్రియను ఉపయోగించి, విరిగిన ముక్కలన్నింటినీ ఒక చోటకు చేర్చి వాటిని పునరుద్ధరించారు. ఇలా తుంటి ఎముకలోని బంతిగిన్నె కీలు, దానికి ఆధారంగా ఉండే ఎముక రెండూ దెబ్బతినడం అత్యంత అరుదు. ఏడాదికి పది లక్షల మందిలో ఇద్దరికి మాత్రమే ఇలా జరుగుతుంది. ఇంత అరుదైన కేసు కావడం, దీన్ని సరిచేయడం కూడా చాలా సంక్లిష్టం కావడంతో అత్యంత జాగ్రత్తలు తీసుకుని ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. శస్త్రచికిత్స చేసిన దాదాపు నెల రోజుల తర్వాత అతడు మళ్లీ ఫాలో అప్ కోసం వచ్చినప్పుడు పూర్తిగా తన సొంతకాళ్లపై నడిచి రావడంతో ఎంతో సంతోషించాం. రఫీక్ తోపాటు అతడి తల్లిదండ్రులూ కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యులకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌ఎండి జిల్లా అధికార ప్రతినిధిగా మల్లికార్జున

ప్రజాశక్తి తుగ్గలి

రాయలసీమ మాదిగ దండోరా కర్నూలు జిల్లా అధికార ప్రతినిధిగా తుగ్గిలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన మల్లికార్జునను నియమిస్తూ ఆర్‌ఎండి వ్యవస్థాపకుడు అనంతరత్నం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయనకి డిక్లరేషన్ ఫారంను అందజేశారు. ఆర్‌ఎండి జిల్లా అధికార ప్రతినిధి మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో మాదికలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతామన్నారు. ఇప్పటికే రాయలసీమలో అనంతరత్నం చేస్తున్న సేవలు మాదిగలకు మరవరాని వన్నారు. ఇప్పటినుండి జిల్లాలో అన్ని గ్రామాల్లో ఉన్న మాదిగల సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

పోలీస్‌స్పందనకు 80 ఫిర్యాదులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు సెబ్ అడిషనల్ ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

బి.తాండ్రపాడు దగ్గర ఉన్న గ్రీన్ ల్యాండ్స్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కాలేజ్ పేరుతో విద్యార్థుల నుండి డబ్బులు కట్టించుకుని, యూనివర్సీటికి కట్టకుండా కొందరు వ్యక్తులు కలిసి సర్టిఫికేట్లు ఇవ్వకుండా కళాశాల బోర్డు తిప్పేసి మోసం చేశారని కర్నూలుకు చెందిన కొందరు బాధిత విద్యార్థులు ఫిర్యాదు చేశారు. తన కుమారుడు లారీ యాక్సిడెంట్‌లో చనిపోయాడని,ఆయనకు ఇద్దరు పిల్లలు, కోడలు ఉన్నారని లారీ యాజమానిని నుండి నష్టపరిహారం ఇప్పించి మా కుటుంబానికి న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన జయమ్మ ఫిర్యాదు చేశారు. తన ఆడపడుచు నా అత్తను మోసం చేసి స్థిర నివాసమైన ఇంటిని తన పేరున రిజిష్టర్ చేయించుకుని మా కుటుంబానికి అన్యాయం చేసిందని పత్తికొండ మండలం దూదేకొండ గ్రామానికి చెందిన బోయ సుశీలమ్మ ఫిర్యాదు చేశారు. తన ఇంటి స్థల పత్రాలు ఫోర్జరికి పాల్పడిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, కుమ్మరి వీధికి చెందిన నాగజ్యోతి ఫిర్యాదు చేశారు. మనీ బూస్టర్ కంపెనీలో పెట్టుబడులు పెట్టించి నమ్మించి,

మోసం చేసిన వ్యక్తుల పై విచారించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గార్లదిన్నెకు చెందిన ఈరేష్ ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా ఎస్‌పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు నాగభూషణం, వెంకటాద్రి, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసం స్పందన : కమిషనర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎ.భార్గవ తేజ అన్నారు. సోమవారం కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ హాల్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగాశ్రీరామ నగర్ వాస్తవ్యులు శివప్రసాద్ తమ వీధిలో డ్రైనేజీని ఆక్రమించుకొని నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిని తొలగించి డ్రైనేజీని యథాస్థితికి తీసుకొని రావాలని కోరారు. వాసవి నగర్ , రిచ్మండ్ విల్లాస్‌కు చెందిన హీరాలాల్, ఇతరులు తమ కాలనీకి తాగు నీటి వ్యవస్థ లేనందున తమ కాలనీ వాసులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, తమ కాలనీకి తాగునీటి పైపు లైను త్వరితగతిన వేయాలని కోరారు.అబ్బాస్ నగర్‌కు చెందిన అబ్దుల్ , తమ వీధిలో సరియైన డ్రైనేజీని వ్యవస్థ లేనందున, తమకు మురుగు నీటి సమస్య ఉన్నదని, దీని వలన తాము తీవ్ర ఇబ్బందికి గురవుతున్నామని, అందువలన ఆ సమస్య పరిష్కరించాలని అభ్యర్థించారు. వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన ఆంజనేయులు , తాము గతంలో టీడ్కో గృహానికి ప్రభుత్వ నిర్ణీత రుసుమును చెల్లించామని, గృహం మంజూరు కానందున తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తాము చెల్లించిన రుసుం తిరిగి ఇప్పించాలని కమిషనర్‌ను అభ్యర్థించారు. టెలికాం నగర్ కి చెందిన యాకబ్ , తదితరులు తమ వీధిలో సరియైన రోడ్డు వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ లేనందున తాము ఏంతో ఇబ్బంది పడుతున్నామని, వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కరించాలని కోరారు. రోజా వీధికి చెందిన నాగేంద్ర , తమ వీధి యందు ఉన్న రోడ్డు ఆక్రమణకు గురియైనదని అందువలన, ఆక్రమణదారులపై

వినతులను స్వీకరిస్తున్న కమిషనర్ భార్గవ్‌తేజ్, డిప్యూటీ కమిషనర్ అనురాధ

తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వాసవి నగర్‌కు చెంది హీరాలాల్, ఇతరులు తమ కాలనీకి ఉత్తర దిక్కున ఉన్నరోడ్డు ఆక్రమణకు గురి అవుతున్నదని, దీనివలన తాము తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి. రమాదేవి , ఎస్ఇ శేషసాయి , సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ , మేనేజర్ చిన్నరాముడు , ఆర్ఓ జునీద్ , హెల్త్ సూపరింటెండెంట్ సుబ్బన్న, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి నిరుపేదకు ఇల్లు : కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి- వెల్దుర్తి

అర్హులైన ప్రతి పేదకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సూచించారు. వెల్దుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆమె మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పని చేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జగనన్న ఇళ్ళ విషయంలో ఏ అధికారైన అవినీతికి పాల్పడితే ఏ ఒక్కరిని ఉపేక్షించబోమన్నారు.ఎంపీడీవో శ్రీనివాస్ రావు, జెడ్పిటిసి సుంకన్న, హౌసింగ్ ఇఇ నాగరాజు, హౌసింగ్ ఎఇ అరవింద్ , వర్క్ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

జాతీయ వాలీబాల్‌కు శరణ్య, ప్రేమ కుమారి ఎంపిక

ప్రజాశక్తి- కర్నూల్‌స్పోర్ట్స్

జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు తరపున శరణ్య, ప్రేమకుమారి ఎంపికైనట్లు వాలీ బాల్ కార్యదర్శి శరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యంత ప్రతిభ కనిపరిచిన కర్నూలు వాలీబాల్ మహిళలు జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంటుకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి రెండో తేదీ నుండి 9వ తేదీ దాకా అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరగబోయే జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సీనియర్ వాలీబాల్ కోచ్‌లు జాఫర్, మున్న , వాలీబాల్ సంఘం హర్షం ప్రకటించారు.

కరాటేలో క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి- కర్నూల్ స్పోర్ట్స్

ఇటీవలే నగరంలో జరిగిన కరాటే బెల్టు పోటీల్లో ఉల్చాల గ్రామానికి చెందిన క్రీడాకారులు తులసి, కవిత ,మొదట స్థానంలో ఠాగూర్ , అనిత రెండవ స్థానంలో గెలుపొందరూ ఈ సందర్భంగా వారికి డివైఎఫ్ఐ ఉల్చాల గ్రామ కమిటీ అభినందించింది. వారిని గెలుపును డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి కిషన్, కర్నూలు మండల కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ ఉల్చాల గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత ఏడాదిగా తాము ఉచితంగా కరాటే శిక్షణ నిర్వహిస్తున్నామని, సుమారు 60 మంది దాకా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఆ విద్యార్థుల్లోని కవిత తులసి ఠాగూర్ అనితలు ఈరోజు కర్నూలు నగరంలో జరిగిన, కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మొదటి రెండవ స్థానాల్లో గెలుపొందడం, డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న కరాటే క్లాసుకు , ఉల్చాల గ్రామానికి గర్వకారణంగా నిలిచ్చారన్నారు. భవిష్యత్తులో అలాగే గ్రామంలో ఉండే విద్యార్థిని విద్యార్థులు ఈ కరాటే క్లాస్ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆంగ్ల అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం..

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆంగ్ల శాఖలో అధ్యాపకురాలి గా పనిచేస్తున్న నఖత్ పర్వీన్ డాక్టరేట్ పట్టా లభించింది. ఆమె ఇంగ్లీషులో "నావల్స్ ఆఫ్ పాల్ మార్షల్ - ఏ స్టడీ" అనే ఆంగ్ల పరిశోధన చేసి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి పట్టా పొందారు. ఆచార్య వి.రవి నాయుడుకు పర్యవేక్షణలో నఖత్ పర్వీన్ సిద్ధాంత గ్రంధాన్ని రూపొందించారు. చక్కటి సిద్ధాంత గ్రంథం రూపొందించి తమ అధ్యాపకురాలు డాక్టరేట్ సాధించడం గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి అభినందనలు తెలిపారు.

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

హెల్మెట్ తప్పని సరిగా ధరించండి

- జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి సూచించారు. రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా సోమవారం నంద్యాలలో అవగాహన ర్యాలీని ఎస్‌పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం వారు హెల్మెట్ ధరించకపోవడమేనని అన్నారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా తిరిగి వస్తాడన్న నమ్మకం లేదని, ఇంటి పెద్దదిక్కును కోల్పోతే ఆ బాధ నరకంగా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలు మొత్తం కుటుంబాన్నే విచ్ఛిన్నం చేస్తాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్లముందు చూస్తూనే ఉంటామన్నారు. నష్టం జరిగిన అనంతరం ఆలోచించే కంటే ముందే జాగ్రత్త పడితే మంచిదన్నారు. జరిమానాలు, కేసులకు భయపడి చాలా మంది హెల్మెట్‌ను కొంటున్నా వాటిని వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదంలో తలకు గాయాలు తగలకుండా కాపాడుతుందని, దుమ్ము, ధూళి, ఎండ నుండి రక్షణ కల్పిస్తుందని చెప్పారు. క్షేమంగా ఇంటికి చేరుతారని, కుటుంబ సభ్యులకు భరోసా వుంటుందన్నారు. ఐఎస్ఐ మార్కు వున్న తేలికపాటి నాణ్యమైన హెల్మెట్‌లను కొనుగోలు చెయ్యాలని, తలకు సరిపడే విధంగా చూసుకోవాలని, తల, మెడ, గడ్డం కింద భాగం వరకు రక్షణ ఇచ్చే విధంగా ఉండాలన్నారు. తలకు హెల్మెట్ ఉన్నప్పుడు వెనుక వచ్చే వాహనాల హారన్ వినపడేలా ఉండాలన్నారు. చిన్నపాటి దూరమైనప్పటికీ ప్రయాణ సమయంలో వాహనచోదకులు ప్రతి ఒక్కరు తుచా తప్పకుండా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో సురక్షితంగా బయట పడే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల టౌన్ డిఎస్పి సి.మహేశ్వర్ రెడ్డి, సిఐలు ప్రభాకర్ రెడ్డి, నరేష్ బాబు, నరసింహులు, రవీంద్ర, ఎస్ఐలు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా ఎస్‌పి

లబ్ధిదారులకు జగనన్న చేదోడు

- 13,536 మందికి రూ.13.53 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న చేదోడు పథకం కింద మూడో విడత జిల్లాలో 13,536 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలో రూ.13 కోట్ల 53 లక్షల 60 వేలు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న చేదోడు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా మూడో ఏడాది 3,30,145 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీలకు రూ.330.15 కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,897 మంది నాయీ బ్రాహ్మణులకు రూ.1,89,70,000, 7,640 మంది రజకులకు రూ.7,64,00,000, టైలర్లు 3,999 మందికి రూ.3,99,90,000 ఖాతాలలో జమ చేశామని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో జగనన్న చేదోడు పథకం మెగా చెక్కును జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ సహాయ కార్య నిర్వహణ అధికారి జాకీర్ హుస్సేన్‌లు లబ్ధిదారులకు అందజేశారు.

మిర్చి యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలి

- నూతన పాలకమండలి రైతులకు మంచి సేవలందించాలి
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మిర్చి యార్డ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మిర్చి కొనుగోలుకు ట్రేడర్లు, వ్యాపారులు ముందుకు రావాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకమండలి చైర్మన్‌గా దేరెడ్డి మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్మ నాగన్నతో పాటు డైరెక్టర్లు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ యార్డు పాలకమండలి యార్డును అభివృద్ధి వైపు నడిపించాలన్నారు. పాలకమండలి రైతుల్లో అవగాహన కల్పించి ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో 95 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వెన్నుపోటు అంటే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గుర్తొస్తాడని, 40 ఏళ్ల అనుభవం 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. బాబాయ్ కలలు కన్నాడని, అందుకే ఈ ఇల్లు నిర్మించి ఇస్తున్నామని ప్రగాల్భాలు పలికారు తప్ప ఎక్కడ కూడా ఒక ఇల్లు కట్టించి ప్రజలకు ఇవ్వలేదని ఆయన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని ఉద్దేశించి అన్నారు. నూతన చైర్మన్ దేరెడ్డి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మిర్చి యార్డ్ ఏర్పాటుకు నంద్యాలలో అవకాశం ఇచ్చారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, చైర్ పర్సన్ మాబున్నిసా, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ కల్పన, మార్కెటింగ్ ఏడి అబ్దుల్ రెహమాన్, పాలకమండలి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మార్కెట్ యార్డ్ చైర్మన్

చైర్మన్‌ను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను గజమాలతో సత్కరిస్తున్న వైసిపి శ్రేణులు

జిల్లా అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్యను జిల్లా అధికారులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అభివృద్ధి లక్ష్యాలు, సమస్యలను పరిష్కరించుకునేందుకు జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆవశ్యకత ఎంతైనా వుందని ఈ మేరకు జిల్లా అధికారులు సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

సంఘం ఉపాధ్యక్షులుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, సెక్రటరీగా డిఆర్డిఏ పిడి వైబి శ్రీధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, కోశాధికారిగా పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లను ఎన్నుకున్నారు.

జిఒ 1ని రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు, సిపిఎం సీనియర్ నాయకులు కే భాస్కర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు పి పకీర్ సాహెబ్ అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయం నుండి నోటికి నల్ల గుడ్డలు కట్టుకొని ర్యాలీగా పటేల్ సెంటర్ మీదుగా గాంధీజీ విగ్రహం వద్ద చేరుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు కే భాస్కర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన జీవో 1 ప్రజాస్వామ్యకులపై నిర్బంధంగా ఉన్న చీకటి జీవో అని ఈ జీవోలో రహదారులు వీధుల్లో సమావేశాలు, ర్యాలీలు, సభలు నిర్వహించ కూడదని పేర్కొన్నారు. జిఒ 1ని రద్దు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక, కర్షక, ఉద్యోగ, న్యాయవాదులు, జర్నలిస్టులు, మహిళా, దళిత, విద్యార్థి, యువజన, పౌర హక్కుల సంఘాలు, ప్రజాస్వామివాదులు దశలవారీగా పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెస్తరాజు, ఎం కర్ణ, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర నాయకులు ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేణుగోపాల్, సిఐటియు నాయకులు ఆరు జయ, సి నాగన్న, మహిళా సంఘం నాయకులు ఎస్ నూర్జహాన్, ఎస్‌బిబి, లక్ష్మీదేవి, రైతు సంఘం నాయకులు రామిరెడ్డి, ఏసన్న తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** జివో 1ని రద్దు చేయాలని సిపిఎం బేతంచర్ల పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వై ఎల్లయ్య డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ వర్ధంతి వర్ధంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ భారత్ బేకరీ వీధిలో మహాత్మా గాంధీ చిత్రపటానికి సిపిఎం నాయకులు వైబి. వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, శ్రీనివాసులు, రామకృష్ణ, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ చిత్రపటం ముందు నాయకులు నోటికి నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, రాజబాబు, వెంకటరమణ, నాగరాజు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** రాష్ట్రంలో రోడ్ షోలు ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందర నల్ల గుడ్డలు మూతికి కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. సిపిఎం పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, రోషన్ వలి, ప్రజా సంఘాల నాయకులు మల్లయ్య, హుస్సేన్నా, షాషావలి, ప్రేమ్ కుమార్, వలి షేక్షావలి, రంగస్వామి, డబ్బావలి, కరిముల్లా, నాగేంద్ర, రజనీ కాంత్, భాస్కర్, రాముడు, అలీ బాష, సలీం, షాహిన్ షా, వరాలు, గోరా, ఖాదర్ వలీ, వలి తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్లలో...

వైయస్సార్ సంచార పశు ఆరోగ్య వాహనాన్ని ప్రారంభిస్తున్న

వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య వాహనం ప్రారంభం

ప్రజాశక్తి - రుద్రవరం

వైయస్సార్ సంచార పశు ఆరోగ్య వాహన సదుపాయాన్ని గ్రామీణ రైతులు సద్వినియోగం చేసుకోవాలని పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలోని పశు వైద్యశాలలో వైయస్సార్ సంచార పశు ఆరోగ్య నూతన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాహనం రుద్రవరం, సిరివెళ్ల మండలాలలో రైతులకు సేవలందిస్తుందన్నారు. కార్యక్రమంలో రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ గిడ్డయ్య, డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, సహకార సంఘం డైరెక్టర్ గోపిరెడ్డి పుల్లారెడ్డి, పలువురు పశువైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం : ఎపిడి

ప్రజాశక్తి - బనగానపల్లె

ఉపాధి కింద ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తామని డోన్ క్లస్టర్ ఎపిడి శ్రీవిద్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని రాళ్ల కొత్తూరు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డోన్ క్లస్టర్ పరిధిలో 28 వేల మందికి కూలీలకు పని కల్పించాల్సి ఉందని, ఇప్పటివరకు 10,192 మందికి పని కల్పించినట్లు తెలిపారు. కూలీలు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీ డిసి టిపి రామ్మోహన్, ఏపీఓ హరికృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ భాష తదితరులు పాల్గొన్నారు

ఉపాధి పనులను పరిశీలిస్తున్న క్లస్టర్ ఏపిడి శ్రీవిద్య

ఆర్ఒఎఫ్ఆర్ భూముల్లో ఐటిడిఎ ఆధ్వర్యంలో బోర్లు

- నీళ్లు పడకపోవడంతో పాటు పూడిపోతున్న వైనం

ప్రజాశక్తి - మహానంది

మహానంది సమీపంలోని తెలుగు గంగ కాలువను అనుకొని ఉన్న ఆర్ఒఎఫ్ఆర్ (రికార్డ్స్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్) భూముల్లో ఐటిడిఎ పిఒ రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సాగునీటి కోసం బోర్లు వేశారు. దాదాపు 60 ఎకరాల్లో చెంచు లక్ష్మి గూడెం గిరి పుత్రులకు గత కొన్ని నెలల క్రితం అటవీ ప్రాంతంలో సాగు భూమిని కేటాయించారు. వారిలో కొంతమందికి ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చారు. సాగుకు అనుకూలంగా ఉండే విధంగా భూమిని చదును చేసి అందులో వివిధ రకాల పండ్ల తోటలను పెంచి గిరిజనులకు అప్పగించేందుకు ఓ సంస్థ ముందుకు వచ్చింది. మహానందిలో గిరిజనులతో స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఐటీడీఏ పీవో రవీంద్రారెడ్డి, సంస్థ ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసి గిరిజన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే సాగుకు అనుకూలంగా భూమి తయారు చేయించి బోర్లు వేసి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. కానీ ఇప్పటికే రెండు బోర్లు వేయగా నీళ్ల పడకపోవడంతో పాటు వేసిన బోరు వేసినట్టే పూడికతో పూడిపోతున్నట్లు సమాచారం. కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు, మహానంది మండల రెవెన్యూ అధికారులు, గిరి పుత్రులు పాల్గొన్నారు.

బోర్లు వేస్తున్న దృశ్యం

అహోబిలంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామిని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎగువ, దిగువ అహోబిలంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనను సన్మానించారు. అనంతరం గంటా శ్రీనివాసరావును బలిజ సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు భార్గవ్ రామ్, శెట్టి విజయ్ కుమార్, గూడూరు సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

శాంతిరాం వద్ద గంటాను కలిసిన బలిజ సంఘం నాయకులు

పాణ్యం : పాణ్యం బలిజ సంఘం నాయకులు శాంతి రాం వైద్యశాల వద్ద మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును కలిసి సంఘం తరుపున సన్మానించారు. నాయకులు శాంతిరాముడు, మాదాసు ప్రసాద్, వెంకటేశ్వర్లు, జనసేన నాయకుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుతో శాంతి రాముడు, జగదీష్ తదితరులు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు ఏసురత్నం

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నరసింహయ్య భవనంలో స్వచ్ఛభారత్ కార్మికుల జిల్లా కమిటీ సమావేశం సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు పెండింగ్‌లో పెట్టడం అన్యాయమన్నారు. కార్మికులకు నెలనెలా వేతనాలు ఇచి, వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. గతంలో ప్రభుత్వం వేతనాలు పెంచుతూ జీవో విడుదల చేసిన నేటికీ జీవో అమలు కాలేదన్నారు. స్వచ్ఛభారత్ కార్మికులకు గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వమే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో నాగన్న, త్యాగరాజు, సుభద్రమ్మ, దేవదాసు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలు

- కర్నూలు జిల్లాకు డబుల్ క్రౌన్
- క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి
- క్లస్టర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలో గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గత మూడు రోజులుగా ఎపి పాఠశాల క్రీడా సమాఖ్య నంద్యాల జిల్లా కార్యదర్శి పీ వీ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14 బాల,బాలికల త్రోబాల్ పోటీలు సోమవారం విజయవంతంగా ముగిశాయి. బాలుర విభాగంలో ప్రథమ స్థానం కర్నూలు, ద్వితీయ స్థానం చిత్తూరు, తృతీయ స్థానంలో వైజాగ్ జట్టు నిలిచాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానం కర్నూలు, ద్వితీయ స్థానం అనంతపురం, తృతీయ స్థానంలో చిత్తూరు జట్టు విజేతలుగా నిలిచాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సాయి గోపాల్ హాజరై మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. గురురాజా విద్యాసంస్థల అధినేత దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ గెలుపొందిన క్రీడకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్ర రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకష్ణారెడ్డి, గురు రాజా విద్యా సంస్థల డైరక్టర్లు మౌలాలి రెడ్డి, షేక్ షావలి రెడ్డి, సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్య కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ శశి కళ, కర్నూలు జిల్లా శాప్ కో ఆర్డినేటర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ, రాష్ట్ర సిఎం కప్పు కో ఆర్డినేటర్ ఏ. పీ. రెడ్డి హాజరయ్యారు. అనంతరం విజేతలకు అతిథులకు ట్రోఫీలు, మెడల్స్, మెరిట్ సర్టిఫికేట్లు అందజేశారు. ఉత్తమ క్రీడాకారుల అవార్డులు బాలుర విభాగంలో శ్రీహరికి, బాలికల విభాగంలో మనోజ్ఞకు వరించాయి. కార్యక్రమంలో నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు నాగేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ రావు, ఫిజికల్ డైరెక్టర్లు షేక్ షావలి, విష్ణు, రాజేష్, సురేష్ నాయుడు, మధు సాల్మన్, శ్రీధర్, కవిత, ప్రసన్న, రానెమ్మ, రేణుక, సుబ్బారావు, రాజు, రాజశేఖర్, వీరయ్య, వివిధ జిల్లాల నుండి కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన జట్టు వివరాలు : బాలుర జట్టుకు మహేష్, శరత్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, చైతన్య, వంశీకష్ణ, జస్వంత్, మత్య రాజు, రిచర్డ్ డేనియల్ ,శివ సాయి రెడ్డి, సాయినాథ్, ప్రసాద్ రెడ్డి, శ్రీహరి ఉన్నారు. బాలికల జట్టుకు మనోజ్ఞ, పూజిత, సుజాత, దివ్య, అంకిత, బంద, హర్షిని రెడ్డి, మహిత, నరసమ్మ, లాస్య ప్రియ, ఇందు, కీర్తన ఎంపికైయ్యారు.

తెలుగు గంగ మద్రాస్ కాలువలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

తెలుగు గంగకు వారబంధి లేకుండా సాగునీరు విడుదల చేయాలి

- ప్రజా సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి తెలుగు గంగ మద్రాస్ కాలువ ద్వారా సాగు తాగునీరు నిరంతరంగా విడుదల చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తెలుగు గంగా మద్రాస్ కాలువలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి డేవిడ్, సిఐటియు నాయకులు రాజు, సిపిఎం నాయకులు రామచంద్రుడు, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగోడు రిజర్వాయర్ నుండి ఒకటో బ్లాక్ నుండి 30వ బ్లాక్ వరకు ఏప్రిల్ 16వ తేదీ వరకు సాగునీరు విడుదల చేయాలని వారాబంధి ద్వారా సాగునీరు విడుదల చేయడం వల్ల చివరి ఆయకట్టుకు నీరు అందక చిన్న సన్నగా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులను మరొకసారి అధికారులు రాజకీయ నాయకులు సమీక్షించి నిరంతరంగా సాగునీటిని విడుదల చేయాలని కోరారు. వారాబంధి ద్వారా సాగునీరు పొలాలకు పూర్తిగా అందడం జరగదని ఇలాంటి పరిస్థితుల్లో రైతులు తమ పంట పొలాలను సాగుచేసి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అబుబక్కర్

బలహీన వర్గాల కోసం ఆవాజ్ కమిటీ కృషి

- ఆవాజ్ కమిటి జిల్లా అధ్యక్షుడు అబుబక్కర్

ప్రజాశక్తి - నందికొట్కూరు

బడుగు, బలహీన వర్గాల కోసం ఆవాజ్ కమిటీ ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అబుబక్కర్ అన్నారు. పట్టణములోని ముబారక్ షాదీఖానా నందు సోమవారము ఆవాజ్ కమిటి తాలూకా కార్యకర్తల సమావేశము ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆవాజ్ కమిటి జిల్లా అధ్యక్షులు అబుబక్కర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని అన్నారు. ఆవాజ్ కమిటీ కేవలం ముస్లింల కోసమే కాకుండా బీసీ,ఎస్సీ,ఎస్టీ బడుగు,బలహీనవర్గాల కోసం పనిచేస్తుందని అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో దాదాపు ఆవాజ్ కమిటీ 20 సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలుచేసిందని తెలిపారు. అనంతరం మండల ఖాజీ హఫీజ్ జలాల్ మాట్లాడుతూ ఆవాజ్ కమిటీ "అందరము అందరికోసం"అనే నినాదంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం ఆవాజ్ కమిటీ సభ్యులు నూతన రాష్ట్ర కమిటిలో ఉపాధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అబుబక్కర్,షేక్ అబ్దుల్లా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటి జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రహిమాన్, సహాయ కార్యదర్శి మహబూబ్ బాషా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్లా, షేక్అబ్దుల్లా, రఫి,గఫూర్,ఆదమ్,ఖాసీమ్,జూపాడుబంగ్లా ఖురేష్, పాములపాడు సోడా బాషా, మిడుతూరు నబిసా తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థినితో పాఠశాల యాజమాన్యం

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆశ్రితా రెడ్డి జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ స్పందన సోమవారం తెలిపారు. రాష్ట స్తాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ క్రీడల్లో భాగంగా కర్నూలులో జరిగిన అండర్- 14 విభాగం రాష్ట్ర స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఆశ్రితా రెడ్డి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. ఎంపికైన విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేష్‌ను కరస్పాండెంట్ స్పందన,హెచ్‌ఎం స్మిత, ఉపాధ్యాయులు,తదితరులు అభినందించారు.

స్మశాన స్నాన ఘట్టం ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో పుచ్చ మల్లారెడ్డి కుమారుడు పుచ్చ సాంబశివారెడ్డి సొంత నిధులు రూ. 1,50,000లతో స్మశాన స్నాన ఘట్టాన్ని నిర్మించి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత్యక్రియల అనంతరం తిరిగి వచ్చే దారిలో బోరు వేసి మోటర్ వాటర్ ట్యాంకులు నిర్మించి, కుళాయిల ద్వారా నీటి స్నానం చేయడానికి సౌకర్యం కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ రామి రెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, ఎస్పీ అంకిరెడ్డి, పుచ్చ వెంకట మల్లారెడ్డి, విఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, పుచ్చ శివ శంకర్ రెడ్డి, పుచ్చ గోపాల్ రెడ్డి, పుచ్చ నాగ మల్లారెడ్డి, చిన్న రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పోరాట ఫలితమే జీవో నెం 3 : సిఐటియు

ప్రజాశక్తి - నందికొట్కూరు

సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆందోళనలు చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలి కార్మికుల కూలి రేట్లు పెంపుదలను చేస్తూ జీవో నెంబర్ 3 విడుదల చేయడం కార్మికుల పోరాట ఫలితమేనని సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే భాస్కర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి పకీరు సాహెబ్, సిఐటియు టౌన్ అధ్యక్షురాలు ఆరు జయ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, స్వాములు, నాగరాజు, పాండు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకో వాలన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 విడుదల చేయడం సంతోషి దయకామని అయితే ఈఎస్ఐ కేసులను ఉపసంహరించుకోవాలని దసరా బోనస్‌ను చెల్లించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న అరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇచ్చి నెలకు 5000 పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు, ముఖ్యంగా కార్మికులంతా ఐక్యమత్యంగా ఉండి అనేక రూపాల్లో పోరాటాలు చేయడం ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, ముర్తు, మదిలేటి, షాలు, లింగన్న, కార్మికులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న సిఐటియు నాయకులు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

శ్రీశైలంప్రాజెక్ట్ : సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆందోళనల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలి రేట్ల పెంపుదలను చేస్తూ జీవో నెంబర్ 3 విడుదల చేయడం కార్మికుల పోరాట ఫలితమేనని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం చిన్న మారన్న, సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు, సివిల్ సప్లై హమాలీ కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న అరియర్స్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సివిల్ సప్లై కార్మికులు ఎం మల్లికార్జున, బి చిన్నమని, ఎం చిన్న, ప్రతాపు, జి మల్లీ నాగేశ్వరరావు, వెంకటేశు,సేకరు పోలయ్య, గాలయ్య, మనోహర్, బాలరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మద్యం వ్యాపారులుగా వైసిపి నాయకులు : టిడిపి

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

మద్యపాన నిషేధం అని చెప్పి ఊరూరా మద్యం దుకాణాలు ప్రారంభించారని, గ్రామాల వైసిపి నాయకులు బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం వ్యాపారులుగా మారారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. సోమవారం మండలంలోని మాయలూరు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు కమీషన్లు తీసుకుంటూ వైసిపి నాయకుల మద్యం వ్యాపారాలకు వత్తాసు పలుకుతున్నారన్నారు. పోలీసుల తీరు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సైకో పాలన పోవాలంటే సైకిల్ రావాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆళ్లగడ్డలో రౌడీయిజానికి, దోపిడీకి దొంగగా మారారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కొడాల నారాయణరెడ్డి, పోరెడ్డి శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, పేరెడ్డి మోహన్ రెడ్డి, బోరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కాగనూరు నారాయణరెడ్డి, కర్నాటి మహేష్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రామస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని పెట్నికోట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధనరెడ్డి అదేశాల మేరకు మండల తెలుగు యువత అధ్యక్షుడు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొంగటి హుసేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యల్ని అడిగి తెలుసుకునానరు. రాష్ట్రంలో నియంత పాలన పోయి మంచి పరిపాలన రావాలంటే రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తును గెలిపించాలని ప్రజలను కోరారు. నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలుగోడు : రాష్ట్రంలో అరాచక పాలన పోవాలని మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముల్లా అబ్దుల్ కలాం అన్నారు. సోమవారం వెలుగోడు మండల బోయ రేవుల గ్రామంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ ఆదేశాల మేరకు రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. శ్రీశైలంలో నియోజకవర్గంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు అమీర్ హంజా, మోమిన్ రసూల్, ఖలీలుల్లా ఖాన్, భూపాల్ చౌదరి, సుధాకర్ రెడ్డి, రఘు స్వామి రెడ్డి, సయ్యద్ ముజీబ్, హుస్సేన్ సాహెబ్ రామనాయుడు, శ్రీను, శంకర్ ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** నిత్యవసర సరుకుల ధరలు కట్టడిలో రాష్ట్ర ప్రభుత్వం విఫలయం అయ్యిందని టిడిపి మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహ రెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి బి సిద్దయ్య పేర్కొన్నారు. ఎర్రగుంట్ల గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవింద్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, జాకీర్ ఖాన్, యువ నాయకులు పాల్గొన్నారు.

200 రోజులు ఉపాధి కల్పించాలి : వ్యకాసం

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

జాబ్ కార్డు ఉన్న వ్యవసాయ కూలీలకు ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం.కర్ణ డిమాండ్ చేశారు. పారుమంచాల గ్రామ సచివాలయంలో సోమవారం సోషల్ ఆడిట్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కలిసి వ్యకాసం నాయకులు ఏపీవో గౌరీ బాయ్‌కి వినతిపత్రం అందజేశారు. మండల కార్యదర్శి ఎం. కర్ణ మాట్లాడుతూ ప్రతి కూలికి ఒక్కొక్కరికి రోజు 500 రూపాయలు ఇచ్చి, పనిముట్లు, మెడికల్ కిట్ అం దించాలన్నారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు సుబ్బరాయుడు, శాంతమ్మ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల గ్రామంలో సిటిజన్స్ సర్వే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో సర్పంచ్ శ్వేతకుమారి, పంచాయతీ కార్యదర్శి యశ్వంత్ ఆధ్వర్యంలో సిటిజన్స్ ఔట్రీస్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేతకుమారి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబం సర్వే చేయించుకోవాలని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి యశ్వంత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో శనగ కొనుగోలు కేంద్రం

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

రైతు భరోసా కేంద్రాల్లో శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏవో కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం మండ్లెం ఆర్‌బీకే కేంద్రాన్ని ఆయన సందర్శించి సిబ్బందితో ఈకేవైసీ, ఈ-క్రాప్ నమోదుపై చర్చించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో శనగ పంటకు ప్రభుత్వం కల్పించిన మద్దత్తు ధర కన్నా తక్కువ ఉన్నా కారణంగా రైతులు త్వరలో ఆర్బీకే కేంద్రాల్లో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సంచాలకులు బాలిశ్వర్, వినోద్, స్రవంతి పాల్గొన్నారు.

పొలం బడి కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం

కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ చలం రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల నగర పంచాయతీలో ఆయా వీధులలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో అన్ని విధాలుగా కృషి జరుగుతుందని నగర పంచా యతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలం రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని కాలనీల అభివృద్ధికి సంబంధించిన నివేదికలను వినిపించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో అన్ని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. బుగ్గాన పల్లి, బేతంచర్ల నగర పంచాయతీలోని కోటపేట డ్రైవర్స్ కాలనీల్లో రోడ్లు కందకం డ్రైనేజీ వంటి సమస్యలపై కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు ఎల్లయ్య, మధులు చైర్మన్‌ను వివరణ అడగగా తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సాధ్యమై నంత త్వరలో పరిష్కరించడం జరుగుతు oదని హామీ ఇచ్చారు. కౌన్సిలర్లు హుస్సేన్, అమ్మ జ్యోతి, సాయికుమార్, కోట్ల మధు, చింతల నాగిరెడ్డి, నాగ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ చలం

గాంధీజీ ఆశయ సాధనకు కృషి : చైర్మన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దేశానికి స్వాతంత్రం తెచ్చి, ప్రజలను స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించేలా చేసిన మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా అన్నారు. సోమవారం మునిసిపల్ కార్యాలయంలో మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డితో కలిసి మునిసిపల్ ఛైర్మన్ మాబున్నిసా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునిసిపల్ ఇంజినీర్ రమణమూర్తి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి, డిఇ, సిబ్బంది పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** జాతిపిత మహాత్మా గాంధీ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని ప్రైవేట్ పాఠశాలల నంద్యాల డివిజన్ అధ్యక్షుడు అమీర్ భాష పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా విజ్ఞాన భారతి హై స్కూల్లో కరస్పాండెంట్లు శివకుమార్, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో విశ్రాంతి గృహం ఎదురుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధ్యాపకులు కంబయ్య, నరేంద్ర, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. సోమవారం మహాత్మా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ లు కొట్రికె హరికిషన్,ఎస్ఎండి జాకిర్ హుస్సేన్, ఏఈ జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు. పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. **చాగలమర్రి :** మండలంలోని పోలీస్ స్టేషన్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గాంధీ సెంటరులో ఆర్యవైశ్య సంఘ నాయకులు గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిం చారు. బిసి సంక్షేమ సంఘ కార్యాలయంలో జిల్లా బిసి సంక్షేమ సంఘ నాయకులు సల్లా నాగరాజు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో హెచ్‌సి గిరిబాబు,పోలీస్ సిబ్బంది వీరాంజనేయులు, హసీనా,ఆశ,సాగర్,ఆర్యవైశ్య సంఘం నాయకులు మల్లికార్జున, చెంచు సుబ్బారావు, బోనాదం రవి,మేడా ప్రసాద్ ,ప్రభాకర్,నవత ప్రసాద్, బచ్చు సుబ్రమాణ్యం, ప్రకాష్, బాలక్రిష్ణ, సురేష్, రంగనాథ్, వినోద్, కిరణ్, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** మున్సిపల్ కార్యాలయం పరిధిలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడారు. ఏఎన్ఎం రాజేశ్వరి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న చైర్మన్, తదితరులు

ఆళ్లగడ్డ : గాంధీ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

డోన్‌లో..

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

: డిసిహెచ్ఎస్ జఫ్రూళ్ళ

ప్రజాశక్తి - నందికొట్కూరు

ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించా లని జిల్లా డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ జఫ్రూళ్ళ వైద్యాధికారులకు సూచించారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను డిసిహెచ్ఎస్ శనివారం ఆకస్మిగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఉన్న ఓపి, కాన్పుల గది, సెప్టిక్ లేబర్, ఎన్‌బిఎస్‌యూ వార్డ్, ఆపరేషన్ థియేటర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఏ రాయుడు, డాక్టర్ ప్రసాద్ నాయక్, డాక్టర్ జక్కి, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ సునీల్ కళ్యాణ్ దేవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాల ఆకస్మిక తనిఖీ చేసిన డి సి హెచ్ ఎస్ జఫ్రూళ్ళ

ఆర్‌డిఓ దాసుకు సన్మానం

ప్రజాశక్తి - ఆత్మకూర్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగాఉత్తమ అధికారి అవార్డు అందుకున్న సందర్భంగా ఆత్మకూరు ఆర్‌డిఓ దాసును తెలుగు దేశం బిసి సాధికారిత శాలివాహన విభాగం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, శ్రీశైలం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు నాగరత్నంలు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యలపై ఎప్పటి కప్పుడు స్పం దిస్తూ బడుగు బలహీనర్గాలకు ఆర్‌డిఒ సమన్యాయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఆర్డీవో దాసును సన్మానిస్తున్న శ్రీనివాసులు,నాగరత్నం

ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట మున్సిపల్ కార్మికులకు ఇబ్బంది కలిగించే ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేసి, పిఎఫ్ బకాయిలు చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు ఏ.రణధీర్, పట్టణ కార్యదర్శి డి రామ్ నాయక్, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, గొడుగురాజు, పెద్ద నాగరాజు, ప్రసాద్, జోషఫ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందర మున్సిపల్ కార్మికులు ధర్నా చేసి మున్సిపల్ చైర్మన్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు రషీద్, కమిషనర్ శ్రీనివాసరావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు కారుణ్య నియామకాల వల్ల చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఉన్న అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు రవి, రాజేష్, నాగన్న, దానమయ్య, జీవరత్నమ్మ, సుగుణమ్మ, రుతమ్మ, సువర్ణమ్మ, సుశీలమ్మ, సతీష్, రాజేంద్ర, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

చాగలమర్రికి చేరిన పర్యావరణ సహిత యాత్ర

ప్రజాశక్తి - చాగలమర్రి

మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన 14 మంది పెడాల్ మిత్ర బృందం తిరుమలకు పర్యావరణ సహిత సైకిల్ యాత్రను చేపట్టారు. పూణేకు చెందిన గిరిష్, గణేష్‌తో కూడిన 14 మంది పిడాల్ టీమ్ సభ్యులు పిట్ ఇండియా మూవ్‌మెంట్ అనే నినాధంతో ఈ నెల 26న తిరుమలకు ప్రారంభించిన సైకిల్ యాత్ర సోమవారం చాగలమర్రికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం వెయ్యి కిలోమీటర్ల సైకిల్ యాత్ర ఈ నెల 31న తిరుమలకు చేరుకుంటామన్నారు. దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణం చేబడుతామన్నారు. యాత్రలో బృంద సభ్యులు చేతన్, సునీల్, రుషి,వైభవ్,విజయ్,యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర చేస్తున్న పెడాల్ మిత్ర బృందం

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.28/2022

B.Y.మదుసూధన రావు. ...వాది

V/S

దురుగడ్డ జయక్రిష్ణ ఆచారి. ...ప్రతివాది

To,
దురుగడ్డ జయక్రిష్ణ ఆచారి,
S/o.రామక్రిష్ణమాచార్యులు,
R/o. H. No.9-125 A,
శ్రీవాణి రామక్రిష్ణ శిల్పకళామందిరం,
నంద్యాల రోడ్, ఆళ్లగడ్డ గ్రామం & మండలం,
కర్నూలు జిల్లా. ప్రస్తుతం నంద్యాల జిల్లా.

దావా సమను

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన నీవు సమన్లు తీసుకోకుండా ఉన్నందున నీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా 17-02-2023 వ తేదీన వేసియున్నారు. నీవు ఆ తేదీన స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 17-02-2023

ఇట్లు
బి. శివప్రసాదరావు,
వాది తరపున న్యాయవాది
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A. No.552/2022 IN O.S.No. 28/2022

B.Y.మదుసూధన రావు. ...పిటీషనర్

V/S

దురుగడ్డ జయక్రిష్ణ ఆచారి. ...రెస్పాండెంట్

To,
దురుగడ్డ జయక్రిష్ణ ఆచారి,
S/o.రామక్రిష్ణమాచార్యులు,
R/o. H. No.9-125 A,
శ్రీవాణి రామక్రిష్ణ శిల్పకళామందిరం,
నంద్యాల రోడ్, ఆళ్లగడ్డ గ్రామం & మండలం,
కర్నూలు జిల్లా. ప్రస్తుతం నంద్యాల జిల్లా.

నోటీసు

పై నెంబరు కేసులో రెస్పాండెంట్ అయిన నీవు నోటీసులు తీసుకోకుండా ఉన్నందున నీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా 17-02-2023 వ తేదీన వేసియున్నారు. నీవు ఆ తేదీన స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 17-02-2023

ఇట్లు
బి.శివప్రసాదరావు,
వాది తరపున న్యాయవాది
ఆళ్లగడ్డ.

కుష్టు నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న డిఎంహెచ్ఓ

కుష్టు వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రజల్లో మరింత అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ అధ్యక్షతన మహాత్మాగాంధీ వర్ధంతిని జాతీయ కుష్టు నిర్మూలణ దినంగా జరపబడుతున్న సందర్భంగా మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నేటి నుండి ఫిబ్రవరి 13 వరకు జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చేత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది చేత కుష్టు వ్యాధి నిర్మూలణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్, టిబి అధికారి డా.ఎం ఎస్‌వికె బాలాజీ కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించిన కలెక్టర్ సందేశంను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైద్యులు మల్లికార్జున రెడ్డి, చంద్రశేఖర్, రేఖ, కాంతారావు, టి.విజయ కుమార్, వై.గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు. **సిరివెళ్ల :** మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా శిరివెళ్లలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారిని దివ్య సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లేప్రే అను బ్యాక్టీరియా వలన వస్తుందన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స విధానం తదితర అంశాలపై వివరించారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి, పీహెచ్ఎన్ సరస్వతి , సూపర్వైజర్ రవి కిషోర్ అమినాబి ,లక్ష్మీదేవి ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. **గడివేముల :** కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మొల్లా జబీన్ తెలిపారు. సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. **ఆత్మకూర్ :** స్పర్శ లెప్రసీపై అవగాహన పెంచుకోవాలని ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నాడు జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కుష్టి వ్యాధిపై పోరాడుదాం కుష్టి వ్యాధిని గత చరిత్రగా మారుద్దాం అనే అంశంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ నారాయణరావు అధ్యక్షత వహించగా ఆత్మకూరు ఎంపీడీవో మోహన్ కుమార్, ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు, బైర్లూటి పిహెచ్సి వైద్యులు పవన్ కుమార్, కొటాల్ చెరువు పిహెచ్సి వైద్యులు బెన్ గురియన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేడి వస్తువులను గుర్తించకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం తదితర లక్షణాలు ఉంటే వైద్యులు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లా:** మండల కేంద్రంలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి గంగాధర్ అవగా హన కల్పించారు. డాక్టర్ సాబా, సిహెచ్ఓ వాహబ్ , లెప్రసి నోడల్ పర్సన్ రాముడు, ఆరోగ్య పర్యవేక్షకులు విజయలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** కుష్టు వ్యాధి పట్ల సమాజంలోని ప్రజలు స్త్రీ పురుషులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని డిపిఓ రామచంద్రారెడ్డి, బేతంచెర్ల పట్టణ వైద్యాధికారి సౌమ్య ప్రియ అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ రామ చంద్రారెడ్డి, డాక్టర్ సౌమ్య ప్రియ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో కుష్టు వ్యాధికి సంబంధించినటువంటి మందులను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా ఇస్తుందని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణ లో కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆలమూరు క్లస్టర్ వైద్యాధికారి అమరనాథ్ రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమం లో 104 వైద్యులు సుల్తాన,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, కార్యనిర్వహణాధికారి సుదర్శన్రావు, తదితరులు పాల్గొన్నారు. **గడివేముల:** మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ఎఎన్ఎం, ఆశా, సచివాలయాల సిబ్బంది ఆధ్వర్యంలో లెప్రసిపై అవగాహన కల్పించారు. పంచలి అన్నారు. **బండి ఆత్మకూర్ :** సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుష్టు వ్యాధిని సమూలంగా నివారిద్దామని బండి ఆత్మకూర్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ భావన వైద్య సిబ్బంది ప్రమాణం చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు కృషి వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భావన మాట్లాడుతూ కుష్టి వ్యాధి లక్షణాలను వెంటనే గమనించి వైద్య సిబ్బందికి తెలియచేయాలని అన్నారు. కుష్టి వ్యాధి లేని సమాజాన్ని తయారు చేయడంలో ప్రజలందరి సహకారం అధికారుల సహకారం అవసరమని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస రావు

జూపాడుబంగ్లా : లెప్రసిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం